http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 16 నవంబర్ 2024

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# రాజకీయాల్లో సెన్సేషన్?

- రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి
- హైదరాబాద్ నుంచి ఢిల్లీకి.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి.
- ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోంది
- ఇప్పటికే ఈ –కార్ రేసింగులో ఆధారాలు లభ్యం కావడం.. కేటీఆర్ ఈ కేసులో కీలకంగా ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది.



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. అటు ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోందితెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా హాట్‌హాట్‌గా నడుస్తున్నాయి. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు - మిగతా3లో



## రేవంత్ దమ్ముంటే మాతో కొట్లాడు

- పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు
- లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ రద్దు చేసి, వెంటనే వారిని జైళ్ల నుంచి విడుదల చేయాలని డిమాండ్
- ఈ ప్రభుత్వానికి తప్పకుండా పేదవాడి ఉసురు తగులతది.
- ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది..
- రేవంత్‌ను హెచ్చరించిన కేటీఆర్

సంగారెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే మాతో కొట్లాడు.. రాజకీయంగా తలపడు కానీ పేదలకు మాత్రం కష్టం కలిగించొద్దు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల రైతులపై నమోదు చేసిన కేసులన్నీ - మిగతా3లో



## ఆమెను రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ ప్రభుత్వ అదృష్టం

- ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించింది
- పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనులను ప్రారంభించిన ఘనత ద్రౌపది ముర్ముదే
- ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపు
- సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది
- బీహార్‌లో నిర్వహించిన ఓ సభలో ప్రధాని మోదీ

## 101 ఏళ్ల వయసులో కన్నుమూసిన జపాన్ యువరాణి

- జపాన్ రాజకుటుంబంలో అతి పెద్ద వయస్కురాలు ప్రిన్సెస్ యురికో
- గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న యువరాణి
- చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన రాజకుటుంబీకురాలు



## తెలంగాణ ఏం సాధించారు?



- రేవంత్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు...
- పేద ప్రజలకు అన్యాయం చేయొద్దు
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు
- సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా
- అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... "సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా" అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. - మిగతా3లో



## గాడిద పాలు పేరుతో రూ. 100 కోట్ల మోసం

- మోసం చేసిన తమిళనాడుకు చెందిన డ్యాంకీ ప్యాలెస్ సంస్థ
- దక్షిణ భారతంలోని రాష్ట్రాల రైతులతో ఒప్పందం
- ఒక్కో గాడిదను వారికి రూ. లక్షన్నరకు విక్రయం
- తొలి మూడు నెలలు రైతులకు సక్రమంగా నగదు చెల్లించిన సంస్థ

## కాంగ్రెస్‌లోకి త్వరలో కారు పార్టీ ఎమ్మెల్యేలు



- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయి
- తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయి
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తా
- అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తా

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని - మిగతా3లో

## ఆ వ్యాఖ్యలపై వెనక్కి తగ్గను..



- మరోసారి నారాయణమూర్తి కీలక కామెంట్స్
- 70 గంటల వర్క్ వీక్ పై ఇటీవల నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే.
- "క్షమించండి.. నేను నా అభిప్రాయాన్ని మార్చుకోలేదు
- నేను చచ్చేంతవరకు ఇదే మాట మీద ఉంటాను"

## పేద ప్రజల హక్కులను కాలరాస్తుంది

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం పనిచేస్తుంది
- సీఎం రేవంత్ రెడ్డి భూదాహానికి వ్యతిరేకంగా..
- మావోయిస్టుల సంచలన లేఖ
- సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ని లగచర్లలో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీకి వ్యతిరేకంగా పోరాడుతున్న గిరిజనులకు తమ మద్దతు



మహబూబ్‌నగర్

సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో మావోయిస్టుల లేఖలు కలకలం సృష్టించాయి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని కొడంగల్, కల్వకుర్తి నియోజకవర్గంలో చేస్తున్న భూదాహానికి వ్యతిరేకంగా మావోయిస్టులు తీవ్రంగా ఖండిస్తూ లేఖలు విడుదల చేయడం సంచలనం సృష్టిస్తోంది. సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లితో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, మాడుగుల, ఆమనగల్ మండలాల్లో ఈ లేఖలు ప్రకంపనలు సృష్టించాయి. అలాగే సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ని లగచర్లలో ఏర్పాటు చేస్తున్న ఫార్మాసిటీకి - మిగతా3లో

# ఆమెను రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ ప్రభుత్వ అదృష్టం

భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ముర్ము పేరును ప్రతిపాదించగానే.. ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చిన విషయాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు.

పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనులను ప్రారంభించిన ఘనత ద్రౌపది ముర్ముదేనని ఆయన కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని మోదీ చెప్పారు. బీహార్‌లో నిర్వహించిన ఓ సభలో ప్రసంగించిన ప్రధాని.. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని, వారి అభివృద్ధికి కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు.

సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



ఆదివాసీలు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామని అన్నారు. ఆదివాసీ యువత క్రీడల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని, వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని ప్రధాని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆదివాసీల సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశామని, బడ్జెట్‌ను రూ.25 వేల కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని తెలియజేశారు.

**ప్రధాని మోదీ ప్రయాణించే విమానంలో సాంకేతిక లోపం.. దేవఘర్‌లో టేకాఫ్ తీసుకోని ఎయిర్‌క్రాఫ్ట్**

ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఎదురైంది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిమిత్తం ప్రధాని జార?ండ్ వెళ్లారు. దేవఘర్‌లో ఆయన విమానానికి సాంకేతిక సమస్య వచ్చింది. సాంకేతిక సమస్యను ఫిక్స్ చేసే వరకు ఆ విమానం అక్కడే ఉండనున్నది. దీంతో ఢిల్లీలో వెళ్లాల్సిన ప్రధాని తిరుగుప్రయాణం మరింత ఆలస్యం కానున్నది. ఇవాళ జార?ండ్‌లో ప్రధాని మోదీ రెండు చోట్ల బహిరంగ సభల్లో పాల్గొన్నారు. బిర్సా ముండా జయంతి ఉత్సవం సందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా ఈ రోజును సెలబ్రేట్ చేసుకుంటారు. నవంబర్ 20వ తేదీన జార?ండ్‌లో రెండో దశ ఎన్నికలు జరగాల్సి ఉన్నది.

అయితే దేవఘర్‌కు 80 కిలోమీటర్ల దూరంలో .. జార?ండ్‌లోని గోడ్డాలో రాహుల్ గాంధీ హెలికాప్టర్‌కు కూడా ఇవాళ సాంకేతిక సమస్య వచ్చింది. దీంతో ఆయన హెలికాప్టర్ 45 నిమిషాల పాటు గ్రౌండ్‌పైనే ఉండిపోయింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నుంచి క్లియరెన్స్ కోసం రాహుల్ ఎదురు చూశారు. అసెంబ్లీ ప్రచారాన్ని అడ్డుకోవాలనే రాహుల్ హెలికాప్టర్‌కు సమస్య వచ్చేలా చేశారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

## ఆ వ్యాఖ్యలపై వెనక్కి తగ్గను..




**ముంబై:** ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణమూర్తి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. 70 గంటల వర్క్ వీక్ పై ఇటీవల నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగిన సంగతి తెలిసిందే. అయితే, తన వ్యాఖ్యలపై ఏమాత్రం వెనక్కి తగ్గేది లేదంటూ ఆయన తనను తాను సమర్థించుకున్నారు. దేశం ముందుకు సాగాలంటే శ్రమించడమే ఏకైక మార్గం అన్నారు. "క్షమించండి.. నేను నా అభిప్రాయాన్ని మార్చుకోలేదు. నేను చచ్చేంతవరకు ఇదే మాట మీద ఉంటాను" అంటూ సీఎన్‌బీసీ లీడర్షిప్ సమ్మిట్ సందర్భంగా మూర్తి తెలిపారు. 1986లో ఇండియా ఆరు రోజుల వర్క్ వీక్ నుంచి ఐదు రోజుల వర్క్ వీక్‌కు మారినప్పుడే తానెంతో అసంతృప్తికి గురైనట్టు తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే కావలసింది విశ్రాంతి కాదు త్యాగం అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీనే వారానికి 100 గంటలు పనిచేస్తున్నారు. ఇందుకు కృతజతగా మనం చేయాల్సింది మరింత శ్రమించి పనిచేయడమే అంటూ మోదీ అంశాన్ని ప్రస్తావించారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలు సైతం ఇలాగే ఎంతో కష్టపడి తమ దేశాభివృద్ధికి పాటు పడుతున్నాయన్నారు. ఇదే విషయంపై గతంలో మూర్తి మాట్లాడుతూ.. తన కెరీర్‌లో రోజుకు 14 గంటల పాటు పనిచేసేవాడినన్నారు. ఉదయం 6:30కి ఆఫీసుకు వచ్చి రాత్రి 8:40కి ఇంటికి వెళ్లేవాడినంటూ గుర్తుచేసుకున్నారు. నీలో ఎంత మేథస్సు ఉన్నా కష్టించి పనిచేయకపోతే దానికి విలువ లేదని.. తాను ఇదే విషయాన్ని నమ్ముతానన్నారు. దేశం పురోగతి సాధించాలంటే సివిల్ సర్వీసెస్ పరీక్షా విధానం ద్వారా మరింత మంది మేనేజిమెంట్ అభ్యర్థులను ఎంపిక చేయాలని ప్రధాని మోదీకి మూర్తి సూచించారు.

## డెహ్రాడూన్‌లో భారీ రోడ్డు ప్రమాదం

**డెహ్రాడూన్:** ఏడుగురు విద్యార్థులు మందు పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత బీఎండబ్ల్యూలో వేగంగా ప్రయాణించారు. ఆ కారు ప్రమాదంలో ఆరుగురు దారుణంగా మరణించారు. వారి తెగిన తలలు, శరీర భాగాలు రోడ్డుపై పడ్డాయి. మృతుల్లో ముగ్గురు యువతులున్నారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 12న ఏడుగురు స్టూడెంట్స్ డెహ్రాడూన్‌లో జల్సా చేశారు. మందు పార్టీ చేసుకున్నారు. అర్ధరాత్రి వేళ బీఎండబ్ల్యూ కారులో హైస్పీడ్‌లో ప్రయాణించారు. డెహ్రాడూన్‌లోని ఓఎన్‌జీసీ చౌక్‌లో ఆ కారు ప్రమాదానికి గురైంది. ఆరుగురు స్టూడెంట్స్ మరణించగా ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం తీవ్రత వల్ల స్టూడెంట్స్ తెగిన తలలు, శరీర భాగాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి. మృతుల్లో ముగ్గురు యువతులున్నారు. కాగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరణించిన స్టూడెంట్స్‌ను డెహ్రాడూన్‌కు చెందిన

అతుల్ అగర్వాల్ (24), రిషబ్ జైన్ (24), నవ్య గోయెల్ ( 23), కామాక్షి( 20), గునీత్ కౌర్ (19), హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కునాల్ కుక్రేజా (23)గా గుర్తించారు. మందు పార్టీ ఇచ్చిన డెహ్రాడూన్‌కు చెందిన సిద్ధేష్ అగర్వాల్ (25) ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే హాస్పిటల్‌లోని ఐసీయూలో చికిత్స పొందుతున్న అతడు కోమాలో ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు బీభత్స కారు ప్రమాదానికి ముందు ఆ స్టూడెంట్స్ పార్టీ చేసుకున్న వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# పినాకా రాకెట్ లాంచర్‌ను పరీక్షించిన డీఆర్డీవో

**న్యూఢిల్లీ:** పినాకా రాకెట్ లాంచర్‌ను ఇవాళ డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. ప్రపంచవ్యాప్తంగా ఆ వెపన్ సిస్టమ్‌కు డిమాండ్ ఉన్న నేపథ్యంలో.. అడ్వాన్స్‌డ్ గైడెడ్ వెపన్ సిస్టమ్‌ను డీఆర్డీవో డెవలప్ చేసింది. పినాకా ఆయుధ వ్యవస్థకు చెందిన రేంజ్, కచ్చితత్వాన్ని, స్థిరత్వాన్ని, ఫైరింగ్ రేట్‌ను పరీక్షించారు. ప్రొవిజినల్ స్టాఫ్ క్వాలిటేటివ్ రిక్వైర్మెంట్స్ ట్రయల్స్‌లో భాగంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను టెస్ట్ చేశారు. పినాకా లాంచర్ల ద్వారా 12 రాకెట్లను ఫైరింగ్ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మేకిన్ ఇండియా ఉత్పత్తికి రక్షణ శాఖ ఊతం ఇస్తున్న సందర్భంగా ఇతర దేశాలు ఆ వెపన్ సిస్టమ్‌పై ఆసక్తి చూపుతున్నాయి. పినాకా మల్టీ బారెల్ రాకెట్ లాంచర్ పై ఫ్రాన్స్ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన హిమార్స్ సిస్టమ్‌తో సమానంగా పినాకా వెపన్ సిస్టమ్‌ను పోల్చుతున్నారు. రక్షణ ఉత్పత్తుల్లో పినాకా ఎగుమతి రికార్డు సృష్టించనున్నది. ఆర్మేనియా తొలుత వీటి కోసం ఆర్డర్ ఇచ్చింది. ఆర్మీని బలోపేతం చేసుకునేందుకు ఫ్రాన్స్ కూడా ఆ వెపన్ సిస్టమ్‌పై ఇంట్రెస్టింగ్‌గా ఉన్నది. మరికొన్ని వారాల్లో ఆ సిస్టమ్‌ను టెస్ట్ చేయనున్నట్లు ఫ్రాన్స్ తెలిపింది. శివుడి విల్లును పినాకం అని పిలుస్తారు. ఆ పేరుతో రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేశారు. భారత ఆర్మీ వద్ద ఉన్న రష్యన్



గ్రాడ్ బీఎం-12కు రీప్లేస్మెంట్‌గా ఈ రాకెట్ సిస్టమ్‌ను తయారు చేశారు. 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో దీన్ని వినియోగించారు. వ్యూహాత్మకంగా ఎత్తు ప్రదేశాల్లో ఉన్న పాకిస్థాన్ స్థావరాలను పికానా సిస్టమ్ ద్వారా పేల్చివేశారు. ఆర్మమెంట్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఈ పినాకా రాకెట్ సిస్టమ్‌ను డెవలప్ చేసింది. మల్టీ బారల్ రాకెట్ సిస్టమ్‌లో రెండు పాడ్స్ ఉంటాయి. వీటిల్లో ఆరేసి రాకెట్లను నింపుతారు. ఆ తర్వాత కేవలం 44 సెకన్లలోనే ఆ 12 రాకెట్లను ఫైర్ చేస్తారు. 700 500 మీటర్ల ఏరియా ఆ ఫైరింగ్‌తో నేలమట్టం అవుతుంది. ఆ సిస్టమ్‌లో ఉన్న బ్యాటరీ మొత్తం 72 రాకెట్లను ఫైర్ చేయగలదు.

## 101 ఏళ్ల వయసులో కన్నుమూసిన జపాన్ యువరాణి



జపాన్ రాజకుటుంబానికి చెందిన అత్యంత పెద్ద వయస్కురాలు, జపాన్ యువరాణి యురికో కన్నుమూశారు. ఆమె వయసు 101 సంవత్సరాలు. టోక్యో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రిన్సెస్ యురికో తుదిశ్వాస విడిచారని రాజకుటుంబం ఓ ప్రకటనలో తెలిపింది. యురికో మరణానంతరం జపాన్ రాజకుటుంబంలో మరో 16 మంది మాత్రమే మిగిలారు. కాగా, యువరాణి అస్తమయం నేపథ్యంలో, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా సంతాపం తెలియజేశారు. ఆమె మరణం పట్ల విచారం వ్యక్తం చేయడం మినహా మరేమీ చేయలేని పరిస్థితి అని తన ప్రకటనలో పేర్కొన్నారు. జపాన్ ప్రజలందరితో పాటు తాను కూడా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని ఇషిబా వెల్లడించారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, ఓ మోస్తరు పక్షవాతం కారణంగా యువరాణి యురికో గత మార్చిలో ఆసుపత్రిలో చేరారు. ఆమె కిడ్నీలు, గుండె పనితీరు కూడా క్షీణిస్తున్నట్టు వైద్య పరీక్షల్లో వెల్లడైంది.

## ఇరాన్ బోటులో డ్రగ్స్



**అహ్మదాబాద్:** భారీ స్థాయిలో డ్రగ్స్ ఉన్న ఇరాన్ బోటు భారత సముద్ర జల్లాల్లోకి ప్రవేశించింది. దీంతో ఇండియన్ నేవీ, ఎన్సీబీ, యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 700 కిలోల మెత్‌ను స్వాధీనం చేసుకున్నారు. 8 మంది ఇరాన్ జాతీయులను అరెస్ట్ చేశారు. శుక్రవారం తెల్లవారుజామున గుజరాత్ సముద్ర తీరంలోని భారత ప్రాదేశిక జలాల్లో ఇరాన్ బోటు అనుమానాస్పదంగా కనిపించింది. అందులో డ్రగ్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయి. కాగా, ఇండియన్ నేవీ, ఇండియన్ కోస్ట్ గార్డ్ 'సాగర్ మంథన్ - 4' అనే కోడ్‌నేమ్‌తో ఆపరేషన్ చేపట్టాయి. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ), గుజరాత్ పోలీస్‌కు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్)తో కలిసి ఆ బోటు వద్దకు చేరుకున్నారు. ఇరాన్ బోటును తనిఖీ చేశారు. అందులో ఉన్న మెత్‌గా పిలిచే 700 కిలోల మెథంఫెటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. బోటులో ఉన్న 8 మంది ఇరానీయన్లను అరెస్ట్ చేశారు. ఈ డ్రగ్స్ విలువ మార్కెట్‌లో రెండు నుంచి ఐదు కోట్ల వరకు ఉంటుందని ఎన్సీబీ అధికారులు తెలిపారు. ఈ డ్రగ్స్ ఎవరికి సరఫరా చేసేందుకు తరలిస్తున్నారో అన్నది దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# డిసెంబర్ నుంచి కొత్త పెన్షన్లకు దరఖాస్తులు

**ఏలూరు :** ఏపీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. త్వరలోనే కొత్త పెన్షన్ల జారీకి సిద్ధం అవుతోంది. శాసనసభ సమావేశాల్లో కొత్త పెన్షన్ల జారీపై పలువురు సభ్యులు ప్రస్తావించడంతో త్వరలో జారీ చేయనున్నట్టు సెర్ప్ మంత్రి వివరణ ఇచ్చారు. అనర్హుల ఏరివేత ప్రక్రియను కూడా చేపడుతున్నారు. ఏపీలో కొత్త పెన్షన్ల జారీకి రంగం సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో అర్హులైన పెన్షనార్దుల నుంచి డిసెంబర్ మొదటి వారం నుంచి దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. కొత్తగా పెన్షన్లకు అర్హులైన వ్యక్తులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, ఏపీ ఆన్లైన్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో మంత్రి శ్రీనివాస్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక పెన్షన్ దారులు పెన్షన్ పంపిణీ సమయంలో గ్రామంలో ఒకటి, రెండు నెలలు లేకపోయినా తదుపరి నెలలో పెన్షన్ మొత్తాన్ని కలిపి ఇవ్వాలని, వరుసగా మూడు నెలల పాటు గ్రామంలో అందుబాటు లేకపోతే వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పెన్షన్ తాత్కాలికంగా ఆపేస్తారని తర్వాత కాలంలో వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే వారికి తిరిగి పెన్షన్ పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.అనారోగ్య కారణాలతో పూర్తిగా మంచానికి లేదా వీల్ చైర్ కు పరిమితమైన వారు పొందే పెన్షన్ లలోను, వికలాంగుల పెన్షన్లలో అనేకమంది అనర్హులు తీసుకుంటున్నారన్న ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో వాటన్నిటిని పునఃసమీక్షించి, సంబందిత శాఖ అధికారులతో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో ఉన్న కుటుంబాలకు పెన్షన్లను రద్దు చేశారు. రూ25వేల లోపు జీతాలు ఉన్న ఉద్యోగుల ఇళ్లలో పెన్షన్లను పునరుద్ధరిస్తామని ప్రభుత్వం




ప్రకటించింది. గతంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్‌లో చిన్నచితక ఉద్యోగాలు చేస్తున్నారనే సాకుతో లక్షలాది మందికి వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు తొలగించింది. రేషన్ కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులందరిని ఒకే యూనిట్‌గా పరిగణించడంతో ఈ సమస్య ఏర్పడింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఇంట్లో వృద్ధులు గ్రామాల్లోనే నివాసం ఉన్నా పెన్షన్లు రద్దు చేశారు. పట్టణాల్లో నామ మాత్రపు జీతాలతో పని చేస్తూ తమ వల్ల కుటుంబాలక పెన్షన్ భరోసా కోల్పోయిన వాళ్లు పెద్ద సంఖ్యలో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 3లక్షల మంది అనర్హులకు సామాజిక పెన్షన్లు అందుతున్నట్టు ప్రభుత్వం గుర్తించినట్టు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అసెంబ్లీలో గురువారం ప్రకటించారు. ప్రభుత్వం వద్ద కొత్తగా రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. మంత్రి సమాధానంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు జోక్యం చేసుకుని అనర్హులకు పెన్షన్ల పంపిణీపై ఏమి చర్యలు తీసుకుంటున్నారని, వికలాంగుల పెన్షన్లలో అక్రమాలు జరుగుతున్నాయని వాటిపై ఏం చేస్తారని మంత్రిని ప్రశ్నించారు. పెన్షన్ల అర్హత మీద కొత్త ప్రభుత్వం జరిపిన పరిశీలనలో 3లక్షల పెన్షన్లకు అనర్హత పొందాయని, మరో 2.5లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. అర్హత లేని వారికి చెల్లించడం, వికలాంగుల్లో అర్హత లేని వారికి ధృవీకరణ ఇచ్చారని, వాటిని సరిచేయాలని స్పీకర్ సూచించడంతో చర్యలు చేపడుతున్నట్టు మంత్రి వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో 8లక్షల మందికి వికలాంగుల పెన్షన్లు ఉన్నాయని వాటన్నింటిని వెరిఫై చేస్తున్నట్టు మంత్రి చెప్పారు. పూర్తి స్థాయిలో వైద్య, ఆరోగ్య శాఖలతో తనిఖీలు చేస్తున్నట్టు తెలిపారు. పెన్షనర్లలో భార్య భర్తల్లో ఎవరైనా మరణిస్తే స్పౌస్ పెన్షన్ జారీ చేసేందుకు, అలాంటి వారికి బకాయిలు చెల్లించడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు మంత్రి శ్రీనివాస్ వివరించారు.

## ప్రేమికుల నడుమ ముద్దులు, కౌగిలింతలు నేరం కాదు : మద్రాస్ హైకోర్టు



ప్రేమ జంటల మధ్య ముద్దులు, కౌగిలింతలు సహజమేనని అది నేరం కాదని మద్రాస్ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ చర్యలను సెక్షన్ 354 ఎ (1) కింద నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అయితే లైంగికంగా వేధించాలనే ఉద్దేశంతో అలాంటి చర్యలకు పాల్పడితే మాత్రం నేరమే అవుతుందని పేర్కొంది. ఈ మేరకు మద్రాస్ హైకోర్టు.. ఓ యువకుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేసింది. కోర్టు నివేదికల ప్రకారం.. సదరు యువకుడు 2020 నుంచి 19 ఏళ్ల యువతితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో ఓ రోజు అతడు యువతిని ఓ చోటకు రమ్మని పిలిచాడు. అక్కడ వారిద్దరూ చాలాసేపు గడిపిన తర్వాత ఆమెను ముద్దాడి, కౌగిలించుకున్నాడు. ఆ తర్వాత ముఖం చాటేయడంతో విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. తనను పెళ్లి చేసుకోవాలని యువకుడిని కోరింది. అయితే ఆమె ప్రతిపాదనను తిరస్కరించిన యువకుడు.. ఆమెకు దూరమయ్యేందుకు ప్రయత్నిస్తుండటంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తర్వాత కేసు కోర్టు దాకా వెళ్లింది. ఈ కేసుపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్ ఆనంద్ వెంకటేశ్.. యువకుడి చర్యలకు సెక్షన్ 354 ఎ (1)(%ఱ%) వర్తించదని స్పష్టంచేసింది. ప్రేమికుల మధ్య ఆలింగనాలు, చుంబనాలు సహజమేనని, ఈ కేసులో క్రిమినల్ ప్రోసీడింగ్స్‌కు అనుమతిస్తే చట్టాన్ని దుర్వినియోగపరిచినట్టేనని తీర్పు ఇచ్చింది.

# కాంగ్రెస్‌లోకి త్వరలో కారు పార్టీ ఎమ్మెల్యేలు

-మొదటిపేజీ తరువాయి

అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

**ఇటీవల సీఎం ఢిల్లీ పర్యటన..**

మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం.

**ఇప్పటికే చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్..**




ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది.

**లోక్‌సభ ఎన్నికల్లో సైతం...**

ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం.

**మరికొద్ది రోజుల్లో...**

మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది

# రేవంత్ దమ్ముంటే మాతో కొట్లాడు

-మొదటిపేజీ తరువాయి

రద్దు చేసి, వెంటనే వారిని జైళ్ల నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ శివార్లలో ఫార్మాసిటీ కేసీఆర్ పెడితే రేవంత్ వాళ్ల కుటుంబ సభ్యుల కోసం మార్చారు. లగచర్లతో పాటు సంగారెడ్డి జిల్లా న్యాలకల్‌లో కూడా రైతులు పోరాటం చేస్తున్నారు. కేసీఆర్ మీకు అండగా ఉంటారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎదుర్కొంటాం.. ఈ ప్రభుత్వానికి తప్పకుండా పేదవాడి ఉసురు తగులతది. 30, 40 కిలోల బరువు లేని పిల్లలు కలెక్టర్‌పై హత్యాయత్నం చేశారని కేసులు పెట్టడానికి మనసు ఎలా ఒప్పింది రేవంత్ రెడ్డి..? చేతనైతే మాతో కొట్లాడు. రాజకీయంగా మాతో తలపడు. పేదలకు కష్టం కలిగించొద్దు. ఈ కేసులన్నీ రద్దు చేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను. రైతులకు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. గర్భిణి అయిన జ్యోతిని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ రేపు హాస్పిటల్‌కు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయిస్తుంది. పేద వర్గాలకు అండగా నిలబడడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని కేటీఆర్ స్పష్టం చేశారు.

**ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది.. రేవంత్‌ను హెచ్చరించిన కేటీఆర్**



సంగారెడ్డి : ఇప్పుడు కొడంగల్ తిరగబడ్డది.. రేపు తెలంగాణ తిరగబడతది అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. మేం అధికారంలోకి వచ్చాక నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు అని రేవంత్‌ను హెచ్చరించారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతులతో ములాఖత్ అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, సిగ్గులేకుండా రాజకీయ రంగు పులిమి బెదిరించే ప్రయత్నం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. అరెస్టు అయిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు ఉన్నారు. రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలు పెట్టారు. కొడంగల్ ఎస్సై, సీఐ, వికారాబాద్ ఎస్పీ కలిసి మూడు గంటల పాటు కొట్టారు. బాధితుల కాళ్లు చేతులు కమిలిపోయి ఉన్నాయి. మెజిస్ట్రేట్ ముందు మిమ్మల్ని కొట్టినట్టు మీరు చెప్తే మళ్లీ కొడుతాం.. మీ ఇంటోళ్లను కూడా కొడుతామని హెచ్చరించారట. అమానవీయంగా, క్రూరంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఒసామా బిన్ లాడెన్ లాంటి తీవ్రవాదుల కోసం ఎలా ఆపరేషన్ చేస్తారో.. అలా లగచర్లలో ఇంటింటి తలుపులు పగులగొడుతూ.. కొందరు ప్రయివేటు వ్యక్తులు బూతులు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డారు. పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు. రేవంత్ రెడ్డి ఒకటి గుర్తు పెట్టుకోవాలి.. ఈ భూమ్మీద ఎవరూ కూడా శ్వాతం కాదు.. నీ పదవి ఐదేండ్లు మాత్రమే. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే రేపోఎల్లుండో తీసేస్తే దిక్కు లేదు నీకు. ఒకటే గుర్తు చేస్తున్నా.. నీవు రాజు, చక్రవర్తివి కాదు. ఒకటి మాత్రం పక్కా ఎస్సీ, ఎస్టీ, బీసీ సన్నకారు రైతుల భూములు గుంజుకుంటా.. మా అల్లుడికి ఫార్మా కంపెనీ పెట్టిస్తా అంటే తెలంగాణ సమాజం తిరగబడితది.. ఇప్పుడు కొడంగల్ మర్లబడ్డది.. రేపు తెలంగాణ మర్లబడతది అని కేటీఆర్ హెచ్చరించారు. మేం అధికారంలోకి వచ్చాక నిన్ను ఏం చేయాలో మాకు తెలుసు. ఇవాళ జైల్లో పెట్టిన 21 మంది కుటుంబాల ఉసురు నీకు తప్పకుండా తగలుతది. బాధిత రైతులకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటది. బెయిల్ కోసం న్యాయ పోరాటం చేస్తాం. రాఘవేంద్ర యాదవ్ అనే ప్రభుత్వ ఉద్యోగిని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. రేవంత్ మెడలు వంచి అతనికి ఉద్యోగం ఇప్పిస్తాం.. అవసరమైతే సుప్రీంకోర్టు దాకా వెళ్తాం. నీ ఉద్యోగం పోనివ్వం. తిరుపతి రెడ్డి దౌర్జన్యాలకు భయపడొద్దు.. ధైర్యంగా ఉండండి.. ప్రజాస్వామ్యబద్ధంగా కొట్లాడుదాం. న్యాయ స్థానాల్లో పోరాటం చేసి బయటకు తీసుకువస్తామని భరోసా ఇచ్చామని కేటీఆర్ తెలిపారు.

# సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం**
**87వేల ఎన్యుమారెటర్‌లను పెట్టి సర్వే జరిపిస్తున్నాం**
**ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యింది**
**దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుంది**



**సిద్దిపేట :** సోషల్ మీడియాలో సమగ్ర సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సర్వేలో ఎలాంటి బ్యాంక్ వివరాలు అడగటం లేదని స్పష్టం చేశారు. 87వేల ఎన్యుమారెటర్‌లను పెట్టి సర్వే జరిపిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 30శాతం సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే వల్ల ఎలాంటి నష్టం జరగదని అన్నారు. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో ఇవాళ (శుక్రవారం) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...దేశానికి దిక్సూచిగా సర్వే నిలబడుతుందన్నారు. సర్వే కావాలని కోరిన వారే నేడు కనబడటం లేదని చెప్పారు. సర్వేను అడ్డుకున్న వారిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అందరికీ గ్రంథాలయ వారోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి పాల్గొన్నారు.

**నెహ్రూ జీవిత చరిత్రను చదవాలి**

"గ్రంథాలయాలు నిరుద్యోగ యువతకు చదువుకోవడానికి ఉపయోగపడేలా చేయాలి. ఈరోజు ఎంప్లాయ్‌మెంట్ క్యాలెండర్ విడుదల చేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల్లో 45 వేల ఉద్యోగాలు ఇచ్చింది. చదివిన జ్ఞానం జీవితంలో ఏదో చోట ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఏం జరుగుతుంది అనేది తెలుసుకునే వేదిక గ్రంథాలయం. సిద్దిపేట గ్రంథాలయం రాష్ట్ర గ్రంథాలయాలకు దీటుగా అభివృద్ధి చేస్తాం. నెహ్రూ ఐఐటీ, ఎయిమ్స్, విద్యాలయాలు, సాంకేతికత రంగంలో అభివృద్ధి చేయడం వల్లనే నేడు దేశం ముందుకు వెళ్తుంది. నెహ్రూ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. బ్రాంచ్ లైబ్రరీల సంఖ్య తక్కువగా ఉంది కావాల్సిన మెటీరియల్ అందించాలి" అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

**ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**

రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధాతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాకో సీనియర్ అధికారిని నియమించి ధాన్యం కొనుగోలును పర్యవేక్షిస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు బాగా పండాయని బీఆర్ఎస్ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదని చెప్పారు. 20 మంది డిఫల్టర్‌లు ఉన్నారు.. ప్రభుత్వ బకాయిలు చెల్లించి మీరు కొనుగోలులో పాల్గొనాలని కోరారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారు..వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి పదవికి అర్హుడా..**

వికారాబాద్ కలెక్టర్‌ను కొట్టడం తప్పే అంటున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అరెస్టులు చేయొద్దంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. కలెక్టర్‌ను కొట్టినా అరెస్టులు వద్దంటున్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రి పదవికి అర్హుడా అని ప్రశ్నించారు. బాధితులు నిరసన తెలపడంలో తప్పులేదని.. కానీ అధికారులపై దాడి చేయడం తప్పన్నారు. కలెక్టర్‌ను కొట్టే ధైర్యం వీరికి ఎక్కడి నుంచి వచ్చిందని అడిగారు. పైనున్న నాయకుల ప్రోత్సాహం వల్లనే కదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 35 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. కోటి 16 లక్షల ఇండ్లను 87 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేయిస్తున్నామన్నారు. ఎన్యుమరేటర్లు తమ ఐడీ కార్డుతో పరిచయం చేసుకోవాలని.. దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయని తెలిపారు. మేడ్చల్ వద్ద రోడ్డుపై సర్వే పెపర్లపై సమాచారం లేదని.. అలాంటిది జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వేపై ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయడానికి సోషల్ మీడియా వేదికగా విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**500 బోనస్ ఇచ్చి తీరుతాం**

కాగా.. కొండపాక మండలం దుద్దేడ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం సందర్శించి, సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని.. కానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు రాద్ధతం చేయకుండా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కో సీనియర్ అధికారి నియమించి ధాన్యం కొనుగోలను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. కాళేశ్వరం లేకున్నా కాళేశ్వరం ద్వారా పంటలు పండాయి అంటున్నారు బీఆర్ఎస్ నాయకులు.. కానీ రాష్ట్రంలో అత్యధికంగా పంటలు పండాయని తెలిపారు. రైస్ మిల్లర్ల విషయంలో ఎక్కడ ఇబ్బంది లేదన్నారు. 20 మంది డిఫల్టర్‌లు ప్రభుత్వ బకాయిలు చెల్లించి కొనుగోలులో పాల్గొనాలని తెలిపారు. 101 మంది రైస్ మిల్లర్లు ఉన్నారని.. వారు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణ ఏం సాధించారు?

-మొదటిపేజీ తరువాయి



ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

**రేపు మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం...**

"మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. రేపు(శనివారం) రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుంది" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

**రేవంత్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు...**

"రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళ్తున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది" అని కిషన్ రెడ్డి విమర్శించారు.

## పేద ప్రజల హక్కులను కాలరాస్తుంది



-మొదటిపేజీ తరువాయి

వ్యతిరేకంగా పోరాడుతున్న గిరిజనులకు తమ మద్దతును తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే పెట్టుబడి వర్గాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తుందని, పేద ప్రజల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈ లేఖలు ప్రధానంగా సీఎం ఆయన సోదరుల ఉద్దేశించి ఉండడంతో పోలీసులు యంత్రాంగం దృష్టి సారించింది. ఈ లేఖలు ఎవరు పంపిణీ చేశారు? ఎలా గ్రామాల్లోకి చేరాయి? అనేదానిపై ఆరా తీస్తున్నారు. మరోవైపు కల్వకుర్తి ప్రాంతంలో బిగ్ బ్రదర్స్ దాదాపు 900 ఎకరాలను అక్రమంగా రైతుల నుంచి తీసుకునేందుకు గత కొన్ని రోజుల నుంచి ప్రయత్నిస్తోంది.
ఈ భూములన్నీ బడా భూస్వాములకు చెందినవి. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే రైతులకు ఓఆర్సీలు ఇచ్చి హక్కు కల్పించింది. మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సారధ్యంలో ఈ భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందని మావోయిస్టులు ఆరోపిస్తున్నారు. మొత్తంగా వరుసగా మావోస్టులు బహిరంగా లేఖలు విడుదల చేయడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## గాడిద పాలు పేరుతో రూ. 100 కోట్ల మోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. గాడిద పాల ఉత్పత్తి పేరిట తమిళనాడుకు చెందిన డ్యాంకీ ప్యాలెస్ సంస్థ రూ. 100 కోట్ల మోసానికి పాల్పడింది. లీటర్ గాడిద పాలు రూ. 1600 లకు కొనుగోలు చేస్తామంటూ దక్షిణ భారతంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రైతులను నమ్మించింది.
అందుకు వారితో ఒప్పందం సైతం కుదుర్చుకుంది. ఆ క్రమంలో ఒక్కొ గాడిదను వారికి రూ. లక్షన్నరకు విక్రయించింది. ఒప్పందం ప్రకారం తొలి మూడు నెలలు రైతులకు సక్రమంగా సంస్థ నగదు చెల్లించింది. ఆ తర్వాత వారికి నగదు చెల్లింపులు నిలిపివేసింది. దీంతో సంస్థ యాజమాన్యాన్ని రైతులు నిలదీశారు. దాంతో వారికి చెక్కులను అందజేసింది. అవి సైతం బౌన్స్ అయ్యాయి. తాము మోసపోయామని రైతులు భావించారు. ఈ నేపథ్యంలో తెలంగాణకు చెందిన బాధితులు శుక్రవారం సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్‌లో తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమను న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. గత 18 నెలలుగా తమకు నగదు చెల్లించడం లేదని వారు తెలిపారు. ఇటీవల కాలంలో గాడిద పాలు విక్రయం బాగా పెరిగింది. వీటికి మంచి డిమాండ్ ఉంది. ఎందుకంటే ఆవు పాలు, గేదె పాలు కంటే గాడిద పాలు శ్రేష్టమైనవని ఓ ప్రచారం అయితే జరుగుతుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలకు సైతం ఈ గాడిద పాలు చెక్ పెడుతుందని ఆరోగ్య నిపుణులు వెల్లడిస్తున్నారు. అలాగే ఈ గాడిద పాల ధర అధికంగా ఉంటుందని సమాచారం. అయితే ఆరోగ్య దృష్ట్యా ఈ పాల వినియోగం అధికంగా ఉంది. దీంతో భారీగా లాభాలు ఆర్జించ వచ్చంటూ..రైతులను డాంకీ ప్యాలెస్ సంస్థ ఆశ చూపింది. ఆ క్రమంలో భారీగా నగదు వెచ్చించి.. గాడిదలను కొనుగోలు చేసేలా వ్యూహ రచన చేశారు. తొలి నాళ్లలో సజావుగా నగదు చెల్లించిన సదరు సంస్థ.. ఆ తర్వాత రైతులను నట్టేట ముంచేసింది. ఈ విషయం ఆలస్యంగా అర్థం చేసుకున్న రైతులు లబోదిబోమంటున్నారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలంటూ ప్రభుత్వాలను వారు అభ్యర్థిస్తున్నారు.

## రాజకీయాల్లో సెన్సేషన్?

-మొదటిపేజీ తరువాయి

అన్నట్లుగా రాజకీయాలు కొనసాగుతున్నాయి. అటు ఏ సమయంలో ఏ నేత అరెస్టు అవుతారా అన్న టెన్షన్ కూడా అలానే కనిపిస్తోంది. ఇప్పటికే ఈ -కార్ రేసింగులో ఆధారాలు లభ్యం కావడం.. కేటీఆర్ ఈ కేసులో కీలకంగా ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది. ఇప్పటికే కేటీఆర్ విచారణ నిమిత్తం గవర్నర్‌ను కలిసిన ప్రభుత్వం.. గవర్నర్ నుంచి పర్మిషన్ రాగానే ఈ కేసులో మరింత ముందుకు దూసుకెళ్లనుంది. ఇదిలా ఉంటే.. ఇటీవలే మంత్రి పొంగులేటి రాష్ట్రంలో బాంబులు పేలబోతున్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అప్పటి నుంచి రాష్ట్రంలో ఏం జరుగబోతోందని అందరూ ఆసక్తి ఎదురుచూస్తున్నారు.గత రెండు రోజులుగా తెలంగాణ రాజకీయాలతో ఢిల్లీలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఫార్ములా ఈ -కారు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇటీవల ఒక్కసారిగా ఢిల్లీలో ప్రత్యక్షం అయ్యారు. రేవంత్, పొంగులేటిని జైలుకు పంపిస్తానంటూ ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. ఓ టెండర్ల అంశంపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశారు. అయితే.. ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ఫిర్యాదు చేసినంత మాత్రాన కేంద్రం వీరిద్దరిపై యాక్షన్‌కు దిగుతుందా అంటే అది అనుమానాలు కలిగించే అంశమే అని చెప్పాలి. కేవలం ఒక పథకాన్ని తీసుకొని.. అందులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తే కేటీఆర్ మాటలను కేంద్రం కూడా ఏ మేరకు నమ్ముతుందా అన్నది తెలియకుండా ఉంది.

## సంపాదకీయం

# రసవత్తరంగా మహారాష్ట్ర పోరు

మహారాష్ట్ర ఎన్నికల్లో కుటుంబ సభ్యులు పరస్పరం ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. క్రమంగా శత్రువర్గాలుగా మారారు. వావి వరసలు, రక్తసంబంధాలు, గౌరవ మర్యాదలు రాజకీయాల్లో బలాదూర్. కుటుంబ సభ్యులు, అత్యంత సమీప బంధువులు ఒకరిపై ఒకరు పోటీపడుతూ కత్తులు దూస్తు న్నారు. దూషణలు చేసుకుంటున్నారు. అనేక స్థానాల్లో తండ్రీ–కూతురు, భార్యా–భర్త, బాబాయ్–అబ్బాయ్ పరస్పరం వైరి వర్గాలుగా ఎన్నికల రణరంగంలో పరస్పరం ఛాలెంజులు విసు రుతూ బరిలో నిలిచారు. మరికొన్ని చోట్ల వీరు వేర్వేరు పార్టీల నుంచి వేర్వేరు స్థానాల్లో పోటీ చేస్తున్నారు. మొత్తంగా మహారా ష్ట్ర ఎన్నికల్లో రక్తసంబంధికుల పోరు రసవత్తరంగా సాగనుంది. ఎన్సీపీ అధినేత, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ అజిత్ పవార్ ఎన్సీపీ నుంచి బారామతిలో పోటీ చేస్తుండగా, ఆయనపై తన సోదరుడి కుమారుడు యుగేంద్ర పవార్ ఎన్సీపీ (శరద్ పవార్) తరపున తొలిసారిగా బరిలో నిలిచారు. ఇప్పటికే అజిత్ పవార్ బారామతిలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. బారామతిలో ఒకే కుటుంబానికి చెందిన అభ్యర్థులు ఇలా ముఖాముఖీ తలపడటం ఇది రెండోసారి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో సైతం శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలేపై– అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేసి ఓటమి చెందారు. ఇక పొరుగునే ఉన్న కర్జత్– జంఖేడ్‌లో అజిత్ పవార్ మరో మేనల్లుడు రోహిత్ పవార్ ఎన్సీపీ (ఎస్పీ) నుంచి బీజేపీకి చెందిన రామ్ షిండేను ఢీకొంటున్నారు. ముంబైలో ఠాక్రే కజిన్‌లు వేర్వేరు సీట్లలో పోటీ చేస్తున్నారు. శివసేన (యూబీటీ) సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే వర్లీ నుంచి తిరిగి పోటీ చేస్తున్నారు. ఆయన తల్లి తరపు బంధువు వరుణ్ సర్దేశాయి బాంద్రాలో రంగంలో ఉన్నారు. అలాగే ఆదిత్య కజిన్ అమిత్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే ముంబైలోని మహిమ్ నుంచి పోటీ చేస్తున్నారు. కాగా గడ్చిరోలి జిల్లాలో అహేరి నియోజకవర్గంలో తండ్రిపై కుమార్తె పోటీ చేస్తోంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్) తరపున తండ్రి బాబా ఆత్రమ్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(శరద్ పవార్) తరపున కుమార్తె భాగ్యశ్రీ ఎన్నికల బరిలో ప్రత్యర్థులుగా నిలిచారు. మరోవైపు ఛత్రపతి శంభాజీనగర్‌లోని కన్నడ్ నియోజకవర్గంలో హర్షవర్ధన్ జాదవ్ తన మాజీ భార్య, మాజీ కేంద్రమంత్రి రావ్ సాహెబ్ దాన్వే కుమార్తె, శివసేన అభ్యర్థిని సంజనా జాదవ్ పోటీలో ఉన్నారు. అలాగే సంజనా జాదవ్ సోదరుడు సంతోష్ దాన్వే జాల్నాలోని భూకర్షన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి ధీరజ్ దేశముఖ్ కుమారులు అమిత్ దేశముఖ్, ధీరజ్ దేశ్ముఖ్ కాంగ్రెస్ అభ్యర్థులుగా లాతూర్, లాతూర్ రూరల్లో ఉన్నారు. అలాగే మరో మాజీ సీఎం, బీజేపీ ఎంపీ నారాయణ రాణే కుమారులు నితీష్ రాణే, నీలేష్ రాణేలు కుడల్, కన్కవలీలా నుంచి శివసేన, బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థులుగా ఎన్నికల రణరంగ క్షేత్రంలో వైరి వర్గాలుగా నిలిచారు. మాజీ మంత్రి గణేష్ నాయక్ అయిరోలిలో బీజేపీ నుంచి, ఆయన కుమారుడు సందీప్ సింగ్ బేలాపూర్‌లో ఎన్సీపీ (ఎస్సీ) నుంచి పోటీ చేస్తున్నారు. మాజీ మంత్రి విజయ్ కుమా ర్ గేవిట్ నందూర్ బర్‌లో బీజేపీ తరఫున, ఆయన కుమార్తె, మాజీ ఎంపీ హీనా గేవిట్ స్వతంత్ర అభ్యర్థిగా అక్కల్కువలో బరిలో నిలిచారు. ఎన్సీపీ మంత్రి చగ్గన్ భుజ్బల్ యెవలాలో పార్టీ తరఫున, అతని మేనల్లుడు, మాజీ ఎంపీ సమీర్ భుజ్బాల్ నంద గావ్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఎన్సీపీ స్టేట్ చీఫ్ జయంత్ పాటిల్ ఇస్లాంపూర్, ఆయన మేనల్లుడు ప్రజాక్తో తాన్పురే రాహురి నుంచి పార్టీ టికెట్లతో పోటీ పడుతున్నారు. బీజేపీ ముంబై అధ్యక్షుడు ఆశిష్ షెలార్ బాంద్రా నుంచి అతని సోదరుడు వినోద్ షెలార్ మలాడ్ వెస్ట్ నుంచి, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి సంతుక్ రావు హంబార్డే పోటీలో ఉండగా, ఆయన సోదరుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే మోహన్‌రావు హంబార్డే కాంగ్రెస్ నుంచి నాందేడ్ సౌత్ అసెంబ్లీ స్థానంలో రంగంలో ఉన్నారు. కాంగ్రెస్ ఎంపీ వసంత్రారావు చవాన్ మరణంతో నాందేడ్ లోక్‌సభ ఉపఎన్నిక ఈ నెల 20న జరుగుతుంది. గత ఎన్నికల్లోనూ ఈ బంధువర్గాలు పరస్పరం కలహించుకొని కుటుంబ బాంధవ్యాలు, రక్తసంబంధాలు మరచి ఎన్నికల పోరులో, బహిరంగ సభల్లో ఒకరి ఇంటి గుట్టు ఒకరు బయట పడేసుకున్నారు. ఇప్పుడు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు ఆస్తులలో వాటాల కోసం అన్న జగన్, చెల్లి షర్మిలా ఇంటి గుట్టు పత్రికలకూ, ఎలక్ట్రానిక్ మీడియాకు అందిస్తున్నారు. అన్నా, చెల్లి మధ్య ఉండాల్సిన ప్రేమ, అనురాగం అంతరించింది. డబ్బు కోసం ఎక్కడెక్కడ వారి కుటుంబానికి ఎన్నెన్ని రకాల ఆస్తులు ఉన్నాయో వారంతట వారే బయట పెట్టుకుంటున్నారు. వీరిద్దరి మధ్య కన్నతల్లి విజయమ్మ తగువులు తీర్చలేక కుటుంబ పరువు బజారున పడేస్తున్నారు. హీన రాజకీయాల కోసం, తుచ్ఛమైన పదవుల కోసం ఒకరిపై ఒకరు రక్తసంబంధం మరచి ఇంటి పరువు బజారులో పెడుతున్నారు. కుటుంబ ఉమ్మడి పరువు గంగలో కలుస్తుంది.

# ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు వేదిక శ్రీబాగ్



రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణకు 1937 నవంబర్ 16 వతేదీ జరిగిన శ్రీ బాగ్ ఒడంబడిక నివురు గప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఎనిమిది దశాబ్దాలు దాటినా, మానని గాయంలాగా ఇప్పటికీ కెలుకుతోంది. గత కొన్ని ఏళ్లుగా నవంబర్ మాసం వస్తే రాయలసీమలో అలజడి రేగుతోంది. ఈ ఏడు సైతం సీమలో ఎవరికి వారు పలు ప్రజా సంఘాలు నవంబర్ 16 వతేదీ శ్రీ బాగ్ ఒడంబడిక అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు యువత పలు పట్టణాల్లో ప్రచారంలో భాగంగా పోస్టర్లు కర పత్రాలు ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై కోస్తా ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, విభేదాలను తొలగించే ఉద్దేశంతోఉమ్మడి మద్రాసులో 1937లో నవంబరు 16న ఎనిమిది మంది సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందమే శ్రీబాగ్ ఒడంబడిక. దీనినే పెద్ద మనుషుల ఒప్పందం అని కూడా అంటారు. దీని ముఖ్య ఉద్దేశం రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలు. మద్రాసులో కాశీనాథుని నాగేశ్వరరావుగారి శ్రీబాగ్ మహలు లో 1937 నవంబరు 19న సమావేశమై (సర్కారాంధ్ర, రాయలసీమ) సామరస్య సాధనగా పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీబాగ్ ఒడంబడిక ) సాధించారు. ఆస్థల గౌరవార్థం ఆ ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడికగా పిలవడం జరిగింది. ఈ ఒప్పందం వీరిమధ్య సదవగాహనను పెంపొందించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కోస్తా, రాయలసీమ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. 1926లో ఏర్పాటైన ఆంధ్ర విశ్వ విద్యాలయమును ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయంతో ఈ విభేదాలు మొదలయ్యాయి. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి డా. సుబ్బారాయన్ తీసుకున్న నిర్ణయాలు ఇందుకు ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఆ తరువాత, 1913నుండి, 1935 వరకు జరుగుతూ వచ్చిన ఆంధ్ర మహా సభ సమావేశాలలో, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలోను ఇవి బయటపడుతూ ఉండేవి. 1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ఓడించ డానికి రాయలసీమ, నెల్లూరు ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నించారు. 1924లో విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీచేసిన రాయలసీమకు చెందిన నాయకుడు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఆంధ్ర నాయకులు ఓడించారు. ఆనాటి రాయలసీమ రాజకీయ నాయ కత్వంలో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండటం, వారు సహజంగానే ప్రత్యేకాంధ్రకు వ్యతిరేకంగా ఉండటం ఈ విభేదాలకు ఒక ప్రధాన కారణం. కేశవ పిళ్ళై, ఏకాంబర అయ్యర్ వీరిలో ప్రముఖులు. 1934 లో రాయలసీమ పరిరక్షణ పేరుతో జస్టిస్ సి. యల్. నరసింహా రెడ్డి కె. సుబ్రహ్మణ్యం చొరవతో రాయలసీమ మహాసభ ఏర్పాటు చేశారు. 1934 జనవరిలో మద్రాసులో తొలి సభ జరిగింది. కడపకు చెందిన నెమలి పట్టాభిరామా రావు సభకు అధ్యక్షత వహించగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సెంట్ మెంట్ ను వ్యతిరేకించే తమిళ కాంగ్రెస్ నేత యస్. సత్య మూర్తి సభను ప్రారంభించారు. తిరిగి 1935 సెప్టెంబర్ లో రెండవ సభ కడపలో జరిగింది. 1937 లో జరిగిన ఎన్నికల్లో జస్టిస్ నరసింహా రెడ్డి సుబ్రహ్మణ్యం ఓడి పోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినది. 1937 ఎన్నికల తర్వాత ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షులుగా భోగ రాజు పట్టాభి సీతారామయ్య ఎన్నికైనారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రతరం చేశారు. అయితే రాయలసీమ ప్రాంత నేతల సహకారం లేనిదే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించడం సాధ్యం కాదని కోస్తా కాంగ్రెస్ నేతలు గుర్తించారు. 1937 అక్టోబర్ లో విజయవాడలో ఆంధ్ర మహాసభ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమకు చెందిన కడప కోటి రెడ్డి అధ్యక్షత వహించగా హాలా హర్వి సీతారామ రెడ్డి ప్రారంభించారు. ఇరువురు కూడా రాయల సీమ నుండి శాసనసభ్యులుగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సహకరించాలంటే రాయలసీమ ప్రయోజనాలకు రక్షణ ఇవ్వ వలసినదిగా ఇద్దరూ కోరారు. ఈ మహాసభలో జరిగిన చర్చలు పరస్పరం భావాలు ఇచ్చి పుచ్చుకున్నందున శ్రీ బాగ్ ఒడంబడిక కుదరడానికి పునాది రాయి పడింది. నాయకులు విభేదాలను తొలగించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. మంత్రివర్గం ఏర్పాటు, నీటిపారుదల, రాజధాని మొదలైన విషయాలలో రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకటప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపాండ్య సుబ్బారావు, వరదాచారి, పప్పూరి రామాచారి, సుబ్బరామి రెడ్డి, ముళ్ళపూడి పల్లంరాజు తదితర సంఘ సభ్యులంతా 1937 నవంబర్ 16న మద్రాసులో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్ లో సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆ ఇంటి పేరుమీదనే ఈ చారిత్రాత్మక ఒప్పందానికి శ్రీబాగ్ ఒడంబడిక అని పేరు వచ్చింది. రాష్ట్ర రాజధాని మద్రాసుగానీ, రాయలసీమలో ఏదో ఒక పట్టణం అయివుండాలి. శాసనసభలో రాయల సీమకు సరియైన ప్రాతినిధ్యము ఉండాలి. సరి సమాన సంఖ్యలో మంత్రు లుండాలి. ఆర్థిక వెనుక బాటు తనం మూలాన వెంటనే తుంగభద్ర, హగరి ప్రాజక్టులు చేపట్టాలి. రాష్ట్ర ఆదాయాన్ని సమానంగా పంచాలి. ఆంధ్ర యూనివర్సిటీ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం. ఒకటి – వైజాగ్ లో రెండవది అనంతపురంలో నెలకొల్పడం. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి కోస్తా ప్రాంతంతో సమానంగా సాధించేందుకు తుంగభద్ర కృష్ణ, పెన్నా నదులపై నిర్మించే పెద్ద ప్రాజెక్టుల ప్రయోజ నాలు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలు జిల్లా స్థాయిలో సమానంగా వుండాలి. రాజధాని హైకోర్టు వేర్వేరు ప్రాంతాల్లో వుండాలి. ముందు ఛాయిస్ రాయలసీమకు ఇవ్వాలి. సదరు తీర్మానాలు సభలో ప్రవేశ పెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదంపొందడం జరిగింది.

# ట్రంప్ గెలుపుపై ఇంత ఆక్రోశమా?



అమెరికా అధ్యక్ష పీఠంపై కూర్చునే వ్యక్తి ఆలోచనలతో ప్రపంచ రాజకీయ దిశ మారుతుందని చాలామంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకు కారణాలు లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా రాజకీయాలను శాసించే అధ్యక్షుడు సమర్థుడు, స్థిర చిత్తుడు దృఢ చిత్తుడు కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అవసరాన్ని అమెరికాలోని దేశభక్తి కలిగిన ఓటర్లు గుర్తించారు. అందుకే ట్రంప్‌ను భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే, మీడియా హౌస్‌లు, పేపర్లు, ఛానళ్లు ఇంటర్నెట్ సైట్లు మొత్తంగా ప్రజా తీర్పు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు అనుకూలంగా ఉందని ఊదరగొట్టాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే వాటి నిజస్వరూపం బట్టబయలైంది. కమలా హారిస్ భారతీయ సంతతికి చెందిన మహిళ అని, ఈ ఎన్నికలలో ట్రంప్ గెలిస్తే–భారతీయ వలసదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, హెచ్‌వన్‌బి వీసాల జారీలో నిబంధనలు కఠిన తరమవుతాయని డెమొక్రటిక్ పార్టీ చేతుల్లోని లెఫ్ట్ మీడియా చేసిన ప్రచారాన్ని భారతీ య అమెరికన్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఎన్ని కల ఫలితాలు తెలియజేస్తున్నాయి. కమలా హారిస్ తల్లి శ్యామలా గోపాలన్ భారతీయ సంతతికి చెందినప్పటికీ, ఆమెకు గానీ, ఆమె కూతురు కమలా హారిస్‌కు గానీ భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల, భారతీయ జీవన విలువల పట్ల సదాభిప్రాయం లేదనే విషయం తెలిసిందే. భారతీయ అమెరికన్లకు కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 ఆర్టికల్ రద్దు విషయంలో మోడీ ప్రభుత్వంపై భారతదేశ భద్రతకు వ్యతిరేకంగా జో బైడెన్, కమల హారిస్ ద్వారా నడపబడే డెమొక్రటిక్ పార్టీ ప్రభుత్వం నోరు పారేసుకోవడం, బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మారణకాండను డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా కమలా హారిస్ ఖండించకపోవడం, అదే సమ యంలో భారతీయులు తనకు అత్యంత ఆప్తులని, బాంగ్లాదేశ్‌లో హిందువులపైన జరిపిన దాడులను తాను ఖండిస్తున్నట్లు ట్రంప్ చెప్పిన మాటలను భారతీయ అమెరికన్ ఓటర్లు బాగా నమ్మారు. ఇక ట్రంప్ గెలుపును జీర్ణించుకోలేని భారతదేశంలోని లెఫ్ట్ మీడియా, మోడీ వ్యతిరేక మీడియా, విదేశీ ఎన్జీవోల ఆర్థిక సహకారం అందుతున్న సంస్థలు తప్పుడు వ్యాఖ్యలతో వ్యాసాలు రాయడంలో తలమునకలై ఉన్నాయి. అమెరికా ఓటర్ల నిర్ణయం అమాయకమని, అనాగరికమని, అమెరికా దేశ ప్రజాస్వామ్యం గజిబిజిగా ఉందని వాపోవడంలో దాగి ఉన్న మర్మం ఏమిటి అని దేశ హితాన్ని కోరే భారతీయ మేధావులు ప్రశ్నిస్తున్నారు. సహజంగా ఏ దేశ ఓటర్లైనా ఆ దేశ భద్రతను, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, తగిన పార్టీని, తగిన అభ్యర్థిని ఎన్నికల్లో ఎన్నుకుంటారు. అమెరికన్ ఓటర్ల నిర్ణయం ఆ దేశ భద్రతకు అనుకూలంగా ఉంది. ఈ విషయంలో భారతదేశంలోని మీడి యా ప్రతినిధులు ఆక్రోశం, ఆందోళన ఎందుకు వ్యక్తం చేస్తున్నట్లు? భారతదేశంలో మే నెలలో లోక్‌సభకు జరిగిన ఎన్నికలను, నవంబర్ 5వ తేదీన జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలను పోలు స్తూ, ఇండియాలో మోడీని గెలిపించిన ఓటర్లూ, అమెరికాలో ట్రంప్‌ను గెలిపించిన ఓటర్లూ ఒకే కోవకు చెందిన అనాగరికులని దుర్వ్యాఖ్యలు చేయడంలో బిజీగా ఉన్న వారి మానసిక స్థితి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.

అమెరికన్ ఓటర్ల నిర్ణయాన్ని అట్లా ఉంచితే, మూడవసారి మోడీ ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడంలో ఈ దేశ హితాన్ని కోరే ఓటర్లు ఎంతో నిబద్ధతను, నిజాయితీని, హేతు బద్ధతన ప్రదర్శించారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుం దని, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వబడుతున్న రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని, నిమ్నవర్గాలపై దాడులు పెరుగుతాయని ఇలా అనేక తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్ పార్టీ నాయకులూ, దాని మిత్రపక్షాల నాయకులు చేసినప్పటికీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమికి అధికారం అందని ద్రాక్ష పండులా మిగిలిపోయింది. పైగా ఇండియా కూటమి అనేక ఉచిత పథకాల హామీలను ఓటర్ల ముందు ఉంచింది. పైగా కుల విభజన చేసి, కులాల వారిగా రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఊదరగొట్టింది. అయినప్పటికీ ఆ కూటమిని భారతీయ ఓటర్లు తృణీకరించారు. వాస్తవంగా హిందుత్వమే జాతీయ విధానంగా ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీకి వ్యతిరేకంగా ముస్లింలు, క్రైస్తవులు, కుల పిచ్చి ముదిరిన హిందువులు సంఘటితమవుతారు. ఈ ఎన్నికల్లో అదే జరిగింది. కాబట్టి ఇండియా కూటమికి 230 సీట్లు వచ్చాయి. కుల పరంగా విడిపోయిన హిం దూ సమాజం ఓటర్లను నమ్ముకుని, మూడవసారి బీజేపీకి 240 సీట్లు సాధించి, మిత్రపక్షాల సహా యంతో అధికారంలోకి రావడం ఆషామాషీ విషయం కాదు. ఆ పార్టీకి పోలైన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే, 2019కీ 2024కు 0.6 శాతం ఓట్లు మాత్రమే వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసంతోనే 63 లోక్‌సభ సీట్లను కోల్పోయింది. ఒకప్పుడు దేశాన్ని తిరుగులేని అధికారంతో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఉత్తరాది రాష్ట్రాల్లో, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో తుడిచిపెట్టుకుపోయిందనే విష యాన్ని మోడీ వ్యతిరేక మీడియా దాచిపెట్టడం మీడియా పక్షపాతానికి ప్రబల నిదర్శనం. ఇక చివరగా శత్రువు మిత్రుడు శత్రువు అనే చాణుక్య నీతిని మనదేశంలోని మోడీ వ్యతిరేకులు బాగా వంట పట్టించుకుని, ట్రంప్ గెలుపుపై అవాకులు చవాకులు పేలడం, అమెరికా ఓటర్ల నిర్ణయాన్ని తప్పు పట్టడం సంస్కార హీనతగా, బుద్ధిహీనతగా పరిగణించబడుతుంది.

# కార్మిక సమస్యలపై చర్చిస్తాం

### ఏఐటియుసిని బద్నాం చేసేందుకు ఉత్సాహం చూపెడుతున్నాయి.

### ప్రెస్ మీట్ లో ఏఐటీయుసి నాయకులు సీతారామయ్య,

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం ఈ నెల 28 న కొత్తగూడెం లో స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసిందని అందులో కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి పరిష్కారం కోసం కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికుల సమస్యల పై చర్చించి అగ్రిమెంట్లు చేసుకొనే పద్ధతిలో జరగాల్సిన స్ట్రక్చర్, చైర్మెన్ లెవెల్, డైరెక్టర్ లెవెల్ సమావేశాలు జరగక కార్మికుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి గెలిచిన తరువాత యాజమాన్యం సెప్టెంబర్ 9 న గుర్తింపు పత్రం ఇచ్చిన వెంటనే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ప్రకారం సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు జరిగె స్ట్రక్చర్, చైర్మన్ లెవెల్, డైరెక్టర్ లెవెల్ సమావేశాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యం కు ఏఐటియుసి లేఖ రాయడం జరిగిందని తెలిపారు, దీని పై యాజమాన్యం ఈ నెల 28 న స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి సమావేశంలో కార్మికుల సమస్యలు ముఖ్యంగా సింగరేణి లో వివిధ కారణాల వల్ల డిస్మిస్ ఐన వారందరికీ తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్లు ఉన్న కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని, మైనింగ్, ట్రేడ్స్ మెన్, ఈ.పి.ఆపరేటర్లకు మెడికల్ అన్ ఫిట్ ఐతే సుటబుల్ జాబ్ ఇవ్వాలని, అలవెన్సులు పెంచాలని, ఇన్సెంటివ్ ఇవ్వాలని తదతర సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి కార్మికుల అంగీకారం తో మెంబర్ షిప్ చేసి యాజమాన్యం తో రికవరి చేయించితె కొన్ని కార్మిక సంఘాలు అవగాహన లేకుండా విమర్శలు చేస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేశారని, ఏఐటియుసి ని బద్నాం చేసేందుకు, బలహీన పరచటానికి మెంబర్ షిప్ రికవరీ విషయం లో కార్మికుల్లో అలజడి సృష్టించారని, దీని పై యాజమాన్యం తమ అభిప్రాయాన్ని తెలపాలని నోటీసు బోర్డు లో పేర్కొన్నారని, కానీ ఎవరూ కూడా కార్మికులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని, కార్మికుల అంగీకారం తో మెంబర్ షిప్ చేయడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా సింగరేణి పరిస్థితి కాంగ్రెస్ పాలనలో పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టు ఐందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి లు తమ పైరవీలతో అభివృద్ధి పనుల పేరుతో సింగరేణి సొమ్ము ను లూటీ చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుంచి ఫండ్స్ తెప్పించుకొని అభివృద్ధి పనులు చేయాలని, సింగరేణి తో వారికి ఏంపని అని వారు ప్రశ్నించారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ కాదని, ప్రభుత్వ రంగ సంస్థ అని, ఇందులో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం చర్చలు జరిపేందుకు ట్రేడ్ యూనియన్ లకు మాత్రమే హక్కు ఉంటుందని వారు పేర్కొన్నారు. సింగరేణి ని గత ప్రభుత్వం లూటీ చేసిందని, అవినీతి ఆరోపణలు వచ్చాయని, మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను అవలంబిస్తూ, ప్రభుత్వ పథకాల కోసం సింగరేణి సొమ్ము ను వాడుకుంటున్నారని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి 33 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు, లేకుంటే భవిష్యత్తు లో సింగరేణి మనుగడ కొనసాగడం కష్టమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో ఏఐటియుసి చేసిన పోరాటాల ద్వారా అనేక అగ్రిమెంట్ లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గత గుర్తింపు సంఘం ఎలాంటి పోరాటం చేయలేదని, ముఖ్యమంత్రి పై ఆధారపడితే సమస్యలు పరిష్కారం కావని, పోరాటాలు చేయడం వల్ల సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకు ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు , ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, ఏఐటియుసి నాయకులు చిప్ప నర్సయ్య, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, తాని రాజబాబు, గొడిశెల నరేశ్, బుర్ర భాస్కర్, దాసరి శ్రీనివాస్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆకుల సురేష్, గాండ్ల కుమార్, ఎం.దేవేందర్ రెడ్డి, తోట చెంద్రయ్య, మిట్టపల్లి మొగిళి, మోరె సమ్మయ్య, బూడిద మల్లెశ్,కీర్తి శేఖర్, గోసుకుల శ్రీనివాస్, ఆశాడపు తిరుపతి, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మారుపేర్ల సమస్యలపై సమావేశం

### సింగరేణి మారుపేర్ల సమస్యను పరిష్కరిస్తాం.

### ఈనెల 25న బాధితులంతా సమావేశానికి రావాలి.

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని :** ఈనెల 28వ తేదీన సింగరేణిలో స్ట్రక్చర్ మీటింగ్ సమావేశం ఉన్నందు కారణంగా ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్న మారుపేరుల సమస్య పైన బాధితులు అందరూ కూడా ఏకమై ఉండాలని, ఈనెల 20వ తేదీన రామగుండం, శ్రీరాంపూర్, మంచిర్యాల ప్రాంతం అంతట నుండి మారుపేర్ల సమస్య పైన ఇబ్బంది పడుతున్న బాధితుల అందరు కూడా రామగుండం చౌరస్తాలో సమావేశానికి హాజరు కావాలి. ఇప్పటివరకు లిస్టులో కేవలం 72 మంది పేర్లు మాత్రమే ఉన్నాయని ఇంకా రామగుండం పరిసరాల ప్రాంతం నుండి మారు పేర్లు ఇబ్బంది పడుతున్న బాధితులు వారి పేర్లు నమోదు చేసుకోవాలని, బాధ్యులు పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యులు లక్క శ్రావణ్, పున్నం వెంకటేష్, వెంకట్, సందీప్, సత్యం, తిరుమల శ్రీనివాస్, హరీష్ యాదవ్, శ్రావణ్, మాచర్ల నవీన్, బాలు గౌడ్, రంజిత్, సంతోష్, ఎడ్లపల్లి ఆదినారాయణ, అంబటి రాజశేఖర్, కార్తీక్ మరియు చాలామంది మారుపేర్ల బాధితులు పాల్గొన్నారు.



# సంతోషిమాతకు అభిషేకాలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** పవిత్రమైన కార్తీకమాసం ప్రజలందరీ జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరు ఒక సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 8వ కాలనీలోని రాణి రుద్రమదేవి సెంటర్ నుండి సంతోషిమాత ఆలయం వరకు 108 కిలోల ఓడి బియ్యం, దీప కాంతులతో ర్యాలీని నిర్వహించారు. అమ్మవారికి 108 రకాల తో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి రోజు అంటే ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినము అని ప్రతిరోజు వెలిగించే దీపాలు ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అలాగే కార్తీక మాసంతో సమానమైనటువంటి మాసం లేదని.ఈ మాసం మొత్తం దీపారాధనతో ప్రతి ఇల్లు సర్వా సుందరంగా ముస్తాబు అవుతుందన్నారు. సనాతన హిందూ ధర్మంలో పండుగల అన్నింటికీ మూల సూత్రం ఆరోగ్య ప్రాప్తి అని. ఆయా కాలాలకు అనుగుణమైన ఆచారాలను నిర్ణయించి, నిశ్చయించి, నిర్దేశించారన్నారు.సనాతన ధర్మంలో కార్తీక పౌర్ణమి శివుడు కేశవులకు పవిత్ర మైన పర్వదినం రోజు కావడంతో ఉసిరిని చెట్టు క్రింద దీపాలు పెట్టి పూజిస్తే సకల దేవతలను పూజించినట్టే, ఉసిరి కొమ్మతో స్నానం చేస్తే సర్వ రోగాలు హరిస్తాయని శాస్త్రులు చెబుతోన్నాయని పేర్కొన్నారు. ఈ చెట్టు నీడలో భూజిస్తే అది అమృతపాయమై దైవానుగ్రహం లభిస్తుందని ఔషధ గుణాలు ఎన్నో ఉన్న ఉసిరిలో అనేక వ్యాధులను తగ్గించే శక్తి ఉందని, ఉసిరి చెట్టు నుంచి వచ్చే చల్లని గాలి రోగ నిరోధక శక్తి పెంచుతుందన్నారు. కార్తీక పౌర్ణమి రోజు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందించే వనభోజనంలో సామాజిక సామరస్యం సమైక్యత సిద్ధిస్తుందన్నారు. విహారం వినోదం ఆనందం ఆహారం ఆరోగ్యం ఆధ్యాత్మికత అన్ని ఒకే చోట సమకూర ఏకైక వేడుకే ఈ కార్తీక వనభోజనం అని. ఈ కార్తీక పౌర్ణమి పండుగ మీ మీ జీవితంలో కాంతులు వెదజల్లాలని వేడుకున్నట్లు కందుల సంధ్యారాణి తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు సదానందం, వసంతలు కందుల సంధ్యారాణికి ఘనంగా సన్మానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు ముకిరి రాజు, కొమ్ము గట్టయ్య, దాసరి శ్రీనివాస్, రాజేష్ నాయక్, ఆకుల శశికుమార్, పొట్ల వెంకట్, ఆకుల కుమార్, రాజబాబు, బాలు, హర్ష, మనోహర, స్వప్న, తదితులున్నారు.

# బిజెపి నాయకుల రాస్తారోకో



అగ్నిధారన్యూస్ గోదావరిఖని: మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది మా కాంగ్రెస్ ఎమ్మెల్యే గా ఉన్నాడు మేము ఏది చేసినా కూడా పోలీసులు కేసు పెట్టారనే అహంకారంతో ఇందారం శ్రీనివాస్ అనే కరడు కట్టిన కాంగ్రెస్ నాయకుడు హిందువులపై పెట్రోలు పోసి తగలబెట్టడానికి ప్రయత్నించడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇలాంటి దృశ్ చర్యలు మరొకసారి పునరావృతం కాకుండా ఇందారం శ్రీనివాస్ పై హత్యాయత్నం కేసును బుక్ చేసి కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాను

ఈరోజు స్థానిక ఎన్టిపిసి లోని కృష్ణా నగర్ వాసులందరూ కలిసి గత అనేక సంవత్సరాలుగా హిందీ హిందూ దేవతల అయినా గణేష్ ఉత్సవాలు దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకునే ప్లేసులో మండపాన్ని నిర్మించుటకు ముగ్గు పోస్తున్న సందర్భంలో హిందువులపై దాడికి పాల్పడి అక్కడికి వచ్చిన వారి అందరిపై పెట్రోల్ పోసి భయభ్రాంతులకు గురి చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇందారం శ్రీనివాస్ పై అటెంప్ట్ మర్డర్ కేసు బుక్ చేయాలని కాలనీవాసులందరూ స్థానిక ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ కు వచ్చిన సందర్భంలో అనేకమంది కాంగ్రెస్ పెద్దలు వారికి వత్తాసు పలుకుతూ కేసు బుక్ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న సందర్భంలో కోపోద్రిక్తులైనటువంటి హిందువులు అందరూ స్థానిక ఎఫ్ సి ఐ చౌక్లో రాస్తారోకోకు దిగడం జరిగింది. కాలనీవాసులపై పెట్రోల్ పోసి హత్యాయత్నానికి పాల్పడ్డ అటువంటి ఇందాక శ్రీనివాసు కి సహకరించిన కొందరు క్రిస్టియన్ ప్రముఖులపై కఠినంగా కేసులు బుక్ చేయాలని ఇలాంటి మళ్లీ పునరావృతం కాకుండా పోలీసువారు కఠిన చర్యలు తీసుకోవాలని రాస్తారోకోలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా హిందూ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో చేయడం జరిగింది. రాస్తారోకోను నిలిపివేయాలని స్థానిక ఎన్ టిపిసి సీఐ ప్రవీణ్ కుమార్ రాస్తారోకోని విరమించాలని నిందితులకు కఠినంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించడం జరిగింది. ఈ రాస్తారోకోలో స్థానికంగా కృష్ణానగర్ వాసులు హిందూ ప్రజలు హిందూ వాహిని కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాస్తారోకో చేయడం జరిగింది.

# ఏఐటియుసి లో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ కార్మికులు.




### కార్మికుల హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసి కి ఉంది.

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న కార్మికులు కాసర్ల వెంకటి, ఎన్ బిక్షపతి లకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించే సత్తా ఏఐటియుసి కి ఉందని, ఎన్నో హక్కులు పోరాడి సాధించిన ఘనత ఏఐటియుసి కి దక్కుతుందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి సివిల్ డిపార్ట్మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, కే.శ్రీనివాస రావు, ఎం.ఎ.గౌస్, బిట్టి వెంకటేశ్వర్లు, ఆకునూరి శంకరయ్య, దాసరి శ్రీనివాస్, వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, దొంత సాయన్న, సోహెల్, సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, ఏ.వి.ఎస్. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని శిల్పుల.... కార్యవర్గం ఎన్నిక.



**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ గోదావరిఖని శిల్పుల కార్యవర్గం ను ఎంపిక చేశారు. గోదావరిఖని అధ్యక్షుడిగా రమేష్ అబ్బా.... ప్రధాన కార్యదర్శిగా దేవి లక్ష్మి నరసయ్య కోశాధికారిగా మేజిక్ రాజా లు ఎంపికయ్యారు .... ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు..పర్యవేక్షణలో జరిగే వ్యక్తిత్వ వికాసము..యువతకు వ్యాపారము . సమర్థ వంతమైన నాయకత్వం.సామాజిక సేవ. ట్రైనింగ్... అంశాలతో పాటు మహనుభావులలో మొట్టమొదటి చాప్టర్ గా మొదలైందని సలహాదారులు ఆర్ .శ్రీనివాస్ తెలిపారు..

# ఐఎన్టియుసి అనుబంధ కమిటీ ప్రకటన

### ప్రకటించిన యూనియన్ అధ్యక్షులు జనక్ ప్రసాద్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** నవంబర్ 14న జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం సింగరేణి లో కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం గత నెల యూనియన్ స్థాపించిన విషయం తెలిసిందే దానికి సంబంధించిన కమిటీ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి అదేహనిసారం అధ్యక్షులు బి జనక్ ప్రసాద్ ప్రకటించారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి ,జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి గౌడ్ , జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి దాస్ , యూనియన్ నాయకులు వికాస్ , సదానందం, పోచయ్య, గడ్డం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం



**అగ్నిధాన్యూస్ గోదావరిఖని:** గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు గంజాయిపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం రాత్రి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నతాధికారుల ఆదేశాలతో శివారు ప్రాంతాలైన విట్టల్ నగర్ తదితర కిరాణా షాపులు తదితర దుకాణాలపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మెరుపు దాడులు చేశారు. పరిసర ప్రాంత కిరాణా షాపులు, చిరు దుకాణాల గంజాయి అమ్మకం, సరఫరా నేరమని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై రమేష్,శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 11వడివిజన్లో గురునానక్ జయంతి వేడుకలు



అగ్నిధారన్యూస్ గోదావరిఖని : గురునానక్ బోధనలతో విశ్వమానవాళిని సన్మార్గంలో నడిపించిన సిక్కుల ఆరాధ్య దైవం, ఆదిగురువు గురునానక్ జయంతి సందర్భంగా 11 వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని సిక్కులకు శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ మరియు సిక్కు మతస్తులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

## కార్తీకమాసంలో పౌర్ణమి అతి పవిత్రమైనది



అగ్నిధార న్యూస్ మంథని : కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినమే.ఈ మాసంలో నెలరోజుల పాటు చేసే పూజలు అన్నింటికంటే కార్తీక పౌర్ణమి నాడు చేసే పూజకు అధిక ఫలం ఉంటుంది.ఈ సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ గౌతమేశ్వర, శ్రీ ఓంకారేశ్వర, శ్రీ బిగ్యేశ్వర, శ్రీ శీలేశ్వర – సిద్దేశ్వర, శ్రీ సురా భాండేశ్వర, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు.పవిత్ర గోదావరి నదిలో భక్తులు పుణ్య స్థానాలు ఆచరించారు.అగ్నితత్వ మాసమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథి రోజున చంద్రుని విశేషంగా ఆరాధించాలి.చంద్రుని ఆరాధించడం వల్ల అన్ని రకాల సౌఖ్యాలు సిద్ధిస్తాయని అలాగే మానసిక ప్రశాంతత కలుగుతుందని శాస్త్రాల్లో చెప్పబడింది.కార్తీక పౌర్ణమి రోజున శివపార్వతులను, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకొని పూజిస్తే భవిష్యత్తులో అంతా మంచి జరుగుతుంది.కార్తీక పౌర్ణమి రోజున శివుడు త్రిపురసురుణ్ణి వధించిన రోజు. అందుకే పౌర్ణమి రోజున త్రిపుర పూర్ణమి అని కూడా పిలుస్తారు.అందుకే కార్తీక పౌర్ణమి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలి.అలాగే దీపదానం చేస్తే అంతా మంచి జరుగుతుంది. అందుకే శ్రీ అరుణాచల క్షేత్రంలో అఖండ దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.కార్తీక పౌర్ణమి రోజున శ్రీకృష్ణ నామస్మరణ చేయడం వల్ల విశేష ఫలితం ఉంటుందని మన పూర్వీకులు చెబుతుంటారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీకి రక్తదానం



## ఉమ్మడి జిల్లాలో సమయానికి బ్లడ్ అంటే గుర్తుకొచ్చేది యువశక్తి ఫౌండేషన్

అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా : వనపర్తి జిల్లా కేంద్రానికి లక్ష్మి డెలివరీ కోసం ఏరియా హాస్పిటల్ అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆమెకు రక్తహీనత ఉండడంవల్ల వెంటనే డాక్టర్స్ %ూ%పాజిటివ్ బ్లడ్ కావాలని నిర్ణయించడంతో కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ని ఆశ్రయించడం జరిగింది. స్పందించిన జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఉమా గారు సరైన సమయంలో రక్తం అందించారు. ఉమారాణి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన యువతి యువకులు ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఉమారాణి డాక్టర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి కి అభిషేకం



అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు): శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆమనగల్లు అయ్యప్ప కొండ నందు శ్రీ పోలోజు శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో అభిషేకము మరియు అన్నదాన కార్యక్రమం జరగడం తో ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కృష్ణ స్వామి, అశోక్ స్వామి, నరసింహ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, గురుస్వామి గిరిబాబు, గోపి, చెన్నకేశవులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ బాలురకు మద్యం విక్రయిస్తున్న వైన్స్

## – యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## – షాపును వెంటనే సీజ్ చేయాలి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి – పోతరవేని క్రాంతి కుమార్



అగ్నిధారన్యూస్ మంథని : మంథని పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుండి శ్రీపాద చౌక్ మార్గమధ్యలో గల ఆర్ ఆర్ వైన్ షాప్ లో అబ్కారీ శాఖ నిబంధనలకు విరుద్ధంగా 18 సంవత్సరాలలోపు ఉన్న బాలురకు మద్యం విక్రయిస్తూ డబ్బు సంపాదన పరమావధిగా వారి భవిష్యత్తును నాశనం చేస్తూ ఉన్నారు.బెల్ట్ షాపులకు సహకరించే విధంగా సమయపాలన లేకుండా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రారంభం , క్లోజ్ చేయడం జరుగుతుంది.అదేవిధంగా పట్టణ నడిమధ్యన ఉండడం మూలంగా వాహనదారులకు ఇబ్బంది కలుగుతూ ప్రమాదాలకు దారితీస్తుంది.గత కొంతకాలం క్రితం ఇదే వైన్ షాప్ ముందు ఇద్దరు వ్యక్తులు తాగి కొట్టుకోవడం మూలంగా రక్తస్రావం జరిగి రెండు గంటలు మంథని అంబేద్కర్ చౌక్ లో హంగామా సృష్టించడం మూలంగా హత్యా యత్నం కేస్ కూడా మంథని పోలీస్ స్టేషన్ లో నమోదు కావడం జరిగింది.మైనర్ బాలురకు మద్యం అమ్మడం తో పాటు పలు రకాల అసాంఘిక కార్యక్రమాల అడ్డాకు కారణభూతమవుతుంది.గత కొంత కాలం క్రితం మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక ఆదేశాలతో మంథని పోలీస్ శాఖ మత్తు రహిత మంథని ఏర్పాటు చేయడానికి గంజాయి స్థావ రాలపై దాడి చేస్తూ యువతను కౌన్సిలింగ్ ఇస్తూ సరైన దారిలో పెట్టే ప్రయత్నం చేస్తూ ఉండగా ఇటువంటి షాప్ యజమానులు , సిబ్బంది మాత్రం యువతను పెడదోవా పట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు కావున ఇట్టి వైన్ షాప్ ను సీజ్ చేసి యజమానులపై తగు కఠినమైన చర్యలు తీసుకోవాలని మంథని ఎక్సైజ్ శాఖ సిఐ ని బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్.



అగ్నిధారన్యూస్ మంథని :మంథని మండలంలోని గద్దలపల్లి,బిట్టుపల్లి వరి ధాన్యం కొనుకోలు కేంద్రాలను శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు మేలు చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలను సాఫీగా నిర్వహించుకోవాలని సూచించారు.ఐటీ , పరిశ్రమల , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఊరురా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం కోతల పేరట రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించి సెంటర్ నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2320, సాధారణ రకానికి 2300 ప్రభుత్వం గుర్తించిన సన్న రకాలకు 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్, ఉపాధ్యక్షుడు గువ్వల రాయమల్లు, సీఈఓ మామిడాల అశోక్,మార్కెట్ ఇంచార్జ్ చెరుకుతోట భగత్,రైతులు తదితరులు పాల్గొన్నారు.


# సమయానికి ముందే రావాలి

## జిల్లా కలెక్టర్ఆదర్శ సురభి



అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:నవంబర్ 17, 18 తేదీల్లో టీజీపీఎస్సీ నిర్వహించే గ్రూప్–3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 8312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు, విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలలో వనపర్తి విద్యార్థుల ప్రతిభ



అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :బాలల దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిభ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో వనపర్తి బాయ్స్ హైస్కూల్ కు చెందిన %ణ%. సాయి వరుణ్, %ఖ%. ప్రభాస్ లు డ్రాయింగ్, %ణ%. సాయి వరుణ్ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు.వీరికి శుక్రవారం శాంతా బయోటెక్ అధినేత వరప్రసాద్ రెడ్డి, ప్రభుత్వ మాజీ సలహాదారు కె.వి.రమణాచారి, సరస్వతి అధ్యక్షులు ఆచార్య ఎల్లూరు శివారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో బహుమతుల ప్రధానం చేశారు.

అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు ాలల దినోత్సవంను పురస్కరించుకొని

తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిభ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు డి. సాయి వరుణ్, యు.ప్రభాస్ లను పాఠశాల ప్రిన్సిపాల్ తారాబాయి, అధ్యాపకులు రవీందర్ గౌడ్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ప్రజల మనిషి... మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా : ప్రజల మనిషి డాక్టర్ బాలకిష్టయ్య శతజయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని విగ్రహానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకిష్టయ్య తన వైద్యవృత్తితో ఎంతోమంది పేద ప్రజల ప్రాణాలు కాపాడి ప్రజా డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆయన 25ఏండ్లు సర్పంచ్,ఛైర్మెన్ గా పదవులు నిర్వహించి ముందు చూపుతో ఆనాడే వనపర్తికి శాశ్వత మంచినీటి పథకం ఏర్పాటు చేశారని రెండు సార్లు ఎం.ఎల్. ఎగా చరిత్రలో నిలిచిపోయే అభివృద్ధి సాధించారు అని అందులో మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,హైస్కూల్ తో పాటు జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేసి విద్యా వైద్యం అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా మహిళా జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేశారు అని అన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడంలో డాక్టర్ బాలకిష్టయ్య కృషి మరువలేనిది అని అన్నారు. బాలకిష్టయ్య ప్రధాన అనుచరులు బలరామ్ అనాడే ప్రజల మనిషి పేరుతో వారి జీవిత విశేషాలతో పుస్తకం ఆవిష్కరణ చేశారని మరోసారి రెండవ సంకలనం వచ్చే విధంగా కృషి చేయాలని అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు. డాక్టర్. భూపేష్ మాట్లాడుతూ బాలకిష్టయ్య వ్యక్తి కాదని ఒక శక్తి,ఒక వ్యవస్థ అని మాతో పాటు ఎందరికో వారు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. వారి పేరిట ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందుకు సహకరిస్తున్న నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మయ్య,గట్టు యాదవ్,,వాకిటి.శ్రీధర్,నందిమల్ల.అశోక్,గంధం.బాలపీరు,గంధం.పరంజ్యోతి కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,కంచే.రవి,గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్,మతీన్, జోహేబ్ హుస్సేన్,సూర్యవంశపు.గిరి,మాణిక్యం,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము, నందిమల్ల.రమేష్, ఆరీఫ్,ముదుసార్,న్.సుబ్బు,ఎన్.రవి,ఖాదర్,శిరిగిరి.మన్నెం,ఖాధర్షా,వజ్రాల.రమేష్,మరియు,డాక్టర్. బాలకిష్టయ్య అభిమానులు బలరాం,స్వరాజ్యం , పలుస.శంకర్ గౌడ్,గంధం.నాగరాజు మల్యాల.బాలస్వామి,అమర్నాథ్,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కోటిలింగాల పుణ్యక్షేత్రం





**అగ్నిధార న్యూస్ (ఎండపల్లి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల గ్రామంలో పుణ్యక్షేత్రమైన కోటిలింగాల క్షేత్రం శ్రీ కోటేశ్వర స్వామి సన్నిధిలోని గోదావరి తీరంలో శుక్రవారం ఉదయం తెల్లవారుజాము నుండి భక్తుల రద్దీ ఎక్కువైంది శంభో శివ:శంభో శివ శివ శంభో అంటూ భక్తుల శివ నామస్మరణతో కోటిలింగాల పుణ్యక్షేత్రం పావనమైంది కార్తీక పౌర్ణమి సందర్భంగా గోదావరి తీరంలో పుణ్య స్థానాలను ఆచరించుటకు అధిక సంఖ్యలో భక్తులు రావడంతో అక్కడి పరిసరాలు జనం తో నిండి పోయింది. మహిళలకు భక్త్ లకు వస్త్రాలు మార్చుకునేటట్లు సరియైన బాత్రూం లేక అవస్థలు పడ్డారు ఆలయ ఈవో కాంత రెడ్డి ఏలాంటి సౌకర్యాలను కల్పించకపోవడం విడ్డూరం అనిపించింది ఆలయ నిర్వాహకుల పై భక్తులు ఆగ్రహావేశంతో మండిపడ్డారు ఎంతో దూరం నుండి వచ్చిన మేము ఇలాంటి పరిస్థితుల్లో చాలా అవస్థలు పడుతున్నాము ఇకనైనా ఆలయ అధికారులు చొరవ తీసుకొని భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సరైన సౌకర్యాలు లేక అవస్థలు పడ్డ భక్తులు ఆగ్రహావేశాలతో ఆలయ నిర్వహణకులపై మండిపడ్డారు ఈ సందర్భంగా స్థానిక ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ మారు దృష్టికి తీసుకువెళ్లగా వారు మాట్లాడుతూ ఆలయ ఈ ఓ కాంతారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు దేవదాయ శాఖ కమిషనర్ తో మాట్లాడి ఇక్కడి ఆలయ పరిసరాల అభివృద్ధి మరియు టూరిజం శాఖ ద్వారా ఆలయాన్ని అభివృద్ధి పరిచి భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలని తక్షణమే దానికి కావలసిన ఏర్పాట్లు తీసుకురావాలని అన్నారు టూరిజం డెవలప్మెంట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటి లింగాల పుణ్యక్షేత్రాన్ని టూరిజం డెవలప్మెంట్ వారితో మరియు రాష్ట్ర మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తనని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# ఆలయాలలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండల పరిధిలోనీ ఆలయాలలో భక్తులతో కిటకిటలడుతూ ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు జరిగాయి. ఉదయం నాలుగు గంటల నుండి మహిళలు ఇంటి ముందు తులసి గద్దెల వద్ద దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని ఆలయాలలో దీపాలు వెలిగించి ఆలయంలో హారతులు అర్పించారు. వెల్దండ మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన గుండాల, మరియు కల్వకుర్తి మండల పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయములో ఆలయాల్లో, భక్తులు పవిత్ర స్నానం చేసి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయాలలో దీపాలు వెలిగించి ఆలయంలో హారతులు అర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోకి చేరుకుని చెట్ల కింద పోసి దీపాలను వెలిగించి పురోహితులకు ఉసిరి దీపాలను బియ్యాన్ని కానుకగా మహిళలు ఇచ్చారు. తమకు ఇష్టమైన కార్తీక పౌర్ణమి రోజున మహిళలు ఎంతో ఇష్టంగా తమకిష్టమైన దేవుళ్లను భక్తిశ్రద్ధలతో పూజించారు.



# షిఫ్ట్ డిజైర్ కారును ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండల కేంద్రంలోని మారుతి సుజుకి షోరూంలో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన సన్రూఫ్ షిఫ్ట్ డిజైర్ కారును మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. మార్కెట్లోకి నూతన కారు వచ్చిన సందర్భంగా షో రూమ్ లో కేక్ కట్ చేసి సరదాగా కారును నడిపారు. మార్కెట్లోకి వచ్చే నూతనకారులు ఎక్కడో పట్టణాల్లో కాకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేటట్లు మండల కేంద్ర షోరూంలోకి నూతన కారును తీసుకొచ్చిన షోరూం మేనేజర్లను అభినందించారు. తమ ఆహ్వానం మేరకు షో రూమ్ కు వచ్చిన దశరథ్ నాయక్ కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, మారుతి షోరూం మేనేజర్ యాదగిరి డైరెక్టర్స్ సేవ్య నాయక్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు లక్ష్మణాచారి వెంకటేష్ అంజి సక్రు పాండు మల్లేష్ శీను షోరూం స్టాపర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత అందజే త

## చారి ట్రబల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోయిని శేఖర్ ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మాజీ చైర్మన్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ , సీకులు గ్రామ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈసందర్భంగా బోయిని శేఖర్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వెంకట రెడ్డి, మాజీ మండల్ కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ , మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎల మందరెడ్డి, చిట్టిల యాదయ్య, గ్రామ అధ్యక్షుడు యాదయ్య, జంగయ్య, విజయ్ ,పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియాలో కార్తీక పౌర్ణమి వేడుకలు.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల శ్రీ కోదండ రామాలయం శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంకార్తీక పౌర్ణమి సందర్భంగా ఉసిరి మనంలో వైభవంగా జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించడం జరిగింది.స్థానిక రామగిరి మండలం సెంటనరి కాలనీ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ కోదండ రామాలయం శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం ఉసిరి మనంలో అత్యంత వైభవంగా జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతాలు ప్రధాన అర్చకులు వేణు మనోహర్ చార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక పౌర్ణమి రోజున దేవాలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించడం విశేష శుభ ఫలితాలనిస్తుందని, స్వామి వారి కృపాకటాక్ష వీక్ష ణాదులతో భోగ భాగ్యాలు సుఖఃసంతోషాలు చేకూరుతాయని,సకల అభీ ష్టములు నెరవేరుతాయని,సకల పాపాల నుండి విముక్తి పొందుతారని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వనం రామచంద్రరావువర్కింగ్ చైర్మన్ గంట వెంకటరమణారెడ్డి కార్యదర్శి ముప్పిడి రవీందర్ ఉపాధ్యక్షులు కాటం సత్యం,కోరు కొప్పుల తులసిరాం, తిప్పర్తి రవీందర్ రెడ్డి ప్రజా తాజా మాజీ ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు..!

## – భక్తులతో కిటకిటలాడిన ఆదివరహస్వామి, శివాలయాలు



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కార్తీక మాసంలో ప్రతిరోజు పర్వదినమే. ఈ మాసంలో నెలరోజుల పాటు చేసే పూజలు అన్నింటికంటే కార్తీక పౌర్ణమి నాడు చేసే పూజకు అధిక ఫలం ఉంటుందనే విశ్వాసంతో శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి, శివాలయాల్లో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో దీపాలు వెలిగించి దీపారాధన, దీపాదానం చేశారు. అగ్నితత్వ మాసమైన కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి తిథి రోజున చంద్రుని విశేషంగా ఆరాధించడం వల్ల అన్ని రకాల సౌఖ్యాలు సిద్ధిస్తాయని, మానసిక ప్రశాంతతా లభిస్తుందని, అలాగే ఈ రోజున శివపార్వతులను, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామిని దర్శించుకొని పూజిస్తే భవిష్యత్తులో అంతా మంచి జరుగుతుందని ప్రగాఢ విశ్వాసం. ఈ రోజు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు ఆలయాల్లో, ఇంట్లో దీపాలు వెలిగించి కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తి పారావశ్యంతో దైవ నామ స్మరణతో ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో గల దేవాలయాల్లో కూడ భక్తులు పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా గ్రామాల్లో వాడ వాడల ఇంటింటా దీపాల కాంతులతో పల్లెలు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లాయి.

# ఒకే ఇంట్లో ఇద్దరికీ ప్రభుత్వ ఉద్యోగాలు



**అగ్ని ధార న్యూస్ ( కల్వకుర్తి) :** వెల్దండ మండలం రాచూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో ఇద్దరు ఉద్యోగాలు సాధించారు. మండల పరిధిలో ని రాచూర్ గ్రామానికి చెందిన గంగాధారి వెంకటేష్ స్వరూప, నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి బైక్ మెకానిక్ చేస్తూ జీవనం కొనసాగించేవాడు కుమారుడు గంగాధారి శ్రీకాంత్,కూతురు గంగధారి లలిత గ్రూప్ 4 ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించారు. గంగధారి శ్రీకాంత్ నాగర్ కర్నూల్ జిల్లా కేం ద్రంలోని భూపరి పాలన విభాగంలో జూనియర్ అసిస్టెంట్ గా,కూతురు గంగధారి లలిత ఉస్మానియ యూనివర్శిటీలో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగాలు సాధించారు. కుమారుడు, కూతురు ఉద్యో గాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఏకలవ్య పాఠశాలలో భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** స్థానిక గుండాల గ్రామం లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్స ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో గుండాల గ్రామం లో ప్రభాత ఫెరి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన ప్రజలతో కలిసి సైనిక విప్లవం సృష్టించిన గొప్ప వీరుడు,స్వతంత్ర సమరయోధుడు బి ర్సాముండా గారని కొనియాడారు. అలాగే ఆయన జన్మదినం నవంబర్ 15 న దేశవ్యాప్తంగా జన జాతీయ గౌరవ దివాస్ గా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల గ్రామ పెద్దలు పర్వత రెడ్డి, భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపాల్ పర్దీప్ కుమార్, సుమన్ ,భాస్కర్, రీనా మొదలైన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, నైపుణ్యత కలిగిన విద్యార్థుల అవసరం సమాజానికి ఎంతో ఉందని విద్యార్థులు భవిష్యత్తులో అంచెలంచలుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలియజేశారు . అదేవిధంగా మార్చి నెలలో పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఏ ఏ కోర్సులు తీసుకోవాలి భవిష్యత్తుకు సంబంధించిన కోర్సుల గురించి అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్జీ త్రీ,ఆడ్రియాల లో ఇంటర్నల్ ఆడిట్ కమిటీ సమీక్షా సమావేశం.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఏరియా జి.యం. కార్యాలయం నందు రామగుండం త్రీ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.రఘుపతి ఆధ్వర్యంలో ఏరియాలలోని వివిధ గనులు,విభాగాల అధికారులు,సంబంధిత సిబ్బందితో ఇంటర్నల్ ఆడిట్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రామగుండం రీజియన్ ఇంటర్నల్ ఆడిట్ విభాగం ఫైనాన్స్ మేనేజర్ పి.మోహన్ రావు మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతులు,వార్షిక ఇంక్రిమెంట్లు,ఇన్-ఔట్ మస్టర్లు,బేసిక్ ఫిక్సేషన్, స్టోర్స్ సామగ్రి నిర్వహణ, గృహ రుణంపై వడ్డీ చెల్లింపు,సివిల్ విభాగం కాంట్రాక్టు ఆర్డర్లు, ఉద్యోగుల రోజూ వారి వేతనాల చెల్లింపు, తక్కువ పని గంటలు, ఆకస్మిక తనిఖీలో ఉద్యోగుల హాజరు, గైర్హాజరు,మొదలగు అంశాలపై ఆడిట్ విభాగం వారు గమనించిన విషయాలు తెలియజేస్తూ వివరణ అడగగా, సంబంధిత గనులు, విభాగాల అధికారులు, సిబ్బంది వివరణ ఇచ్చారు.అదే విధంగా భవిష్యత్తులో ఈ తరహా పొరపాట్లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అమలు చేయాల్సిన విధానాలు చర్చించి పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఇంచార్జ్ జనరల్ మేనేజర్ జి.రఘుపతి మాట్లాడుతూ ఆడిట్ విభాగం వారు తెలియజేసిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, భవిష్యత్తులో పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో ఫైనాన్స్ ఎజీఎం పి.శ్రీనివాసులు, ఓ.సి. వన్ స్టోర్స్ ఇంచార్జ్ అజయ్ కుమార్,ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి,అధికారులు ఎన్.రామకృష్ణ మతిన్ హుస్సేన్,విక్రమ్, సాయికృష్ణ,వివిధ గనులు,విభాగాల క్లరికల్ సిబ్బంది,ఆడిట్ విభాగం సిబ్బంది జ్యోతి,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీ త్రీ పరిధిలో గల మైసమ్మ వద్ద అన్నదాన కార్యక్రమం.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో గల ఏఎల్పి కి వెళ్లే దారి లో గల మైసమ్మ టెంపుల్ వద్ద అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న ఏ.ఎల్పి ప్రాజెక్ట్ ఆఫీసర్.కొలిపాక నాగేశ్వరరావు,మేనేజర్. జనార్ధన్, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. వై.వి రావు,సెంట్రల్ సెక్రెటరీ జూపాక. రాంచందర్,బ్రాంచ్ సెక్రెటరీ ఎంఆర్సి రెడ్డి,బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ డీ.టీ రావు గారు.పిట్ సెక్రెటరీ. గంగాధర్.నాయకులు. బండారు లింగయ్య,శేఖర్,సత్య, రాజ్ కుమార్,పిన్నింటి రవీందర్ రెడ్డి. పాల్గొన్నారు.

# హైమాక్స్ లైటింగ్స్ ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ.




మాజీ ఎంపీపీ.ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్.

పెద్దపల్లి జిల్లా రామగిరి మండల ప్రజా పరిషత్ నిధులతో ఏర్పార్చిన హైమక్స్ లైటింగ్స్ ని రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని సాయిబాబా టెంపుల్ లో మరియు పన్నూర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన హైమక్స్ లైట్స్ ని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు,మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,స్థానిక మాజీ ఎంపీటీసీ చింద మహేష్ ,మాజీ ఎంపీటీసీ, ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నీరజ తులసిరాం గౌడ్,మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, టౌన్ అధ్యక్షులు కట సత్యం ,మాజీ ఎంపీటీసీ లు వనం రామచందర్ రావు,కొట్టె సందీప్ ,రామగిరి యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి శివ,ఉడత శంకర్,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అవినాష్,పన్నూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్,, మాజీ జడ్పీటీసీ లు గంట రమణారెడ్డి,ఎల్లే రామ్మూర్తి,మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జాగిరి రజిత,సత్రం సమ్మయ్య,జీకే యాదవ్,తాటి గోపాల్,మారగోని సంతోష్,సిద్ధం నారాయణ,చేతి సుధాకర్,సిద్ధ మురళి,తాటి సతీష్ ఆరెల్లి మహేందర్,ఎరవేణి అజయ్, గుడిసెల సంతోష్,బంకు మల్లేష్,సిద్ధం బన్నీ,చిప్పకుర్తి స్వామి, దేవునూరి రాజేష్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్బంగా మజ్జిగ పంపిణీ

**అగ్నిధారన్యూస్.మందమర్రి.నవంబర్ 15.:** మందమర్రి మార్కెట్ ఏరియా లోని వి3 చలివేంద్రంలో శుక్రవారం సకినాల విక్రమ్ 28వ, పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, కుటుంబ సభ్యుల చేతుల మీదుగా.. మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. విక్రమ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...విక్రం చదువులో తనదైన షైనీలో టెన్త్ క్లాస్ నుండి ఇప్పటివరకు ప్రతి ప్రతిభను కనబడుతూ పీహెచ్డీ వరకు వెళ్లి పీహెచ్డీలో గోల్డ్ మెడల్ సాధించిన సకినాల విక్రమును పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు,ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు, వ్యాపారస్తులు, పలువురు,ఈ వేడుకల్లో పాల్గొని విక్రమ్ ను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**అగ్ని ధారణ న్యూస్. మందమర్రి. నవంబర్ 15.:** మందమర్రి మున్సిపాలిటీ 18వ వార్డులో రూ. 4.90 లక్షల అంచనాతో.. నూతన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను వార్డు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎండీ, జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... వార్డుల్లో డ్రైనేజీ సమస్య ఉందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి, తెలపడంతో తక్షణమే స్పందించి వెంటనే నూతన డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చెయించారని,బస్తి ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోగుల రాజయ్య,సత్తయ్య, ఇషాక్ చిట్టి సారయ్య గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**అగ్నిధారన్యూస్. మందమర్రి. నవంబర్ 15.:** కార్తీక పౌర్ణమి సందర్భంగా.. శైవ క్షేత్రాలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రముఖ దేవాలయాలైన మందమర్రి పట్టణంలోని,అన్ని శైవ క్షేత్రాలలో ..భక్తుల రద్దీ పెరిగింది. ఉదయాన్నే సముద్ర తీరాల్లో పుణ్య స్థానాలు ఆచరించి, మొక్కలను తీర్చుకున్నారు.ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు దీపారాధన చేశారు.పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయంలో.. ఘనంగా శివాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. మందమర్రి మార్కెట్ లోని అన్ని శైవ క్షేత్రాలలో ఉదయాన్నే భక్తుల రద్దీ పెరిగింది.ఆలయాలలో దీపారాధన,ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.కార్తీక పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఘనంగా కార్తీక మాస,దీపాలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాతలకు ప్రత్యేక పూజలు చేసి,వాటి దీవెనలు అందుకున్న భక్తులు.కార్తీక పౌర్ణమి రోజున,మందమర్రి పట్టణంలో,అన్ని శైవ క్షేత్రాలలో కిటకిటలాడిన భక్తజనం.

# సింగరేణిలో ఆర్థిక క్రమశిక్షణతో పెరిగిన లాభాలు.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ మొదటి అర్ధ భాగంలో సింగరేణి అదుర్స్ గత ఏడాది తో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ స్థూల లాభం 36 శాతం వృద్ధిఆర్థిక క్రమ శిక్షణ తో పెరిగిన లాభాలుస్వయంగా అన్ని శాఖల పని తీరును సమీక్షిస్తున్న సింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్మంచి స్ఫూర్తినిచ్చిన అవగాహన సదస్సులుఅత్యధిక లాభాల వాటా, దీపావళి బోనస్ లతో కొత్త ఉత్సాహంలో కార్మికులువార్షిక లక్ష్య సాధన దిశగా వడివడిగా అడుగులు ముందుకు వేస్తున్నారు.తీవ్ర వర్ష ప్రభావాన్ని అధిగమిస్తూ,తన వినియోగదారులకు తగినంత బొగ్గును సరఫరా చేస్తూ సింగరేణి సంస్థ గడచిన ఏడు నెలల కాలంలో గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ లాభం గడించి ముందుకు దూసుకుపోతోంది.ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్థ భాగంలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి కొన్ని అవాంతరాలు ఏర్పడినప్పటికీ వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇప్పుడు మళ్లీ ఉత్పత్తి రథం వేగంగా కదులుతోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ప్రతి రోజు అన్ని ఏరియాల తో ఉత్పత్తి పై ప్రత్యేకంగా సమీక్షిస్తూ అవాంతరాలను అధిగమించేందుకు రోజువారీగా దిశా నిర్దేశం చేస్తూ లక్ష్యాల సాధన దిశగా అన్ని శాఖలను సమాయత్తం చేస్తున్నారు. ఫలితంగా బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నులను సాధించాలని సింగరేణి వ్యాప్త అధికార యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది.దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు అమ్మకం ద్వారా రూ.17151 కోట్లు, విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.2286 కోట్ల టర్నోవర్ను నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు బొగ్గు, థర్మల్ విద్యుత్ అమ్మకాల ద్వారా పన్ను చెల్లింపునకు ముందు రూ.4 వేల కోట్ల స్థూల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. గతేడాది ఇదే సమయానికి ఆర్థించిన రూ.2932 కోట్ల మీద ఇది 1072 కోట్లు అదనం కావడం విశేషం. మొత్తమ్మీద గతేడాదితో పోల్చితే స్థూల లాభం పై 36 శాతం వృద్ధి నమోదైంది.ఆత్మ విశ్వాసం, ఉత్సాహం నింపిన ప్రభుత్వ ప్రోత్సాహం

రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఇటీవలనే సింగరేణి చరిత్రలోనే అత్యధిక లాభాల వాటా 796 కోట్ల రూపాయలను ప్రకటించి చెల్లించేలా ఆదేశాలివ్వడం,అలాగే దీపావళి బోనస్ 358 కోట్ల రూపాయల చెల్లింపుతో పాటు కార్మికుల రక్షణకు సింగరేణి ప్రత్యేక చొరవ చూపడం కూడా వారిలో కార్మిక శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది.మరో వైపు రాష్ట్ర ప్రభుత్వం సహకారం,దిశా నిర్దేశంతో కంపెనీ కల్పించిన కోటి రూపాయల ప్రమాద బీమా వారిలో ధీమాను పెంచుతోంది.అలాగే కొత్తగూడెం ఏరియాలోని వీకే ఓ.సీ,ఇల్లందు ఏరియాలోని జే.కే ఓ.సీల కు అటవీ శాఖ అనుమతులు లభించడం సంస్థ భవిష్యత్కు భరోసానిచ్చాయి.

గతంలో ఎవరూ నిర్వహించని విధంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనుల రక్షణ కమిటీలు, పిట్ కమిటీలు, వర్క్ ఇన్స్పెక్టర్ల లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏక కాలంలో 40 గనులకు సంబంధించిన 1500 మంది సూపర్వైజరీ సిబ్బందిని ఉద్దేశిస్తూ.. ఉత్పత్తి కన్నా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్మికులు,సూపర్వైజర్లు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు.ఈ సమావేశం కూడా కార్మికుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొనవచ్చు. అలాగే సంస్థ ఛైర్మన్ స్వయంగా ఏరియాల్లోని వివిధ గనులను తనిఖీ చేస్తూ సంక్షేమంపై దృష్టిసారించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. కంపెనీ తీసుకుంటున్న ఆర్థిక క్రమశిక్షణ చర్యలు, భూ గర్భ గనుల్లో నష్టాలపై ఉద్యోగులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. అంతేకాక కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు మరియు ఇతర అధికారుల పోస్టుల భర్తీకి ఛైర్మన్ తక్షణ చర్యలు తీసుకున్నారు. రెండు ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి మొత్తం 599 మంది కొత్త ఉద్యోగులను ఈ నెలలో నియమించ బోతున్నారు.తద్వారా ప్రతి గనిలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, అధికారులు, క్లర్కులు వంటి పోస్టుల్లో కొత్త ఉద్యోగులు చేరనున్నారు. వాస్తవాలు గ్రహించి ఉత్సాహంగా కదులుతున్న సింగరేణీయులు ఇది ఇలా ఉండగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారి సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మికుల బాధ్యత అనే అంశం పైన ప్రత్యేక సమావేశాలు, సామూహిక విందు కార్యక్రమాలను ఇటీవల నిర్వహించడం జరిగింది. ఇందులో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంపై, యంత్రాల వినియోగాన్ని పెంచడంపై పూర్తి అవగాహన కలిగించారు. దీంతో అన్ని ఏరియాల్లోనూ కంపెనీ యంత్రాల వినియోగాన్ని 14 గంటల నుంచి 20 గంటల వరకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మణుగూరు, రామగుండం వన్, ఇల్లందు,కొత్తగూడెం, ఆర్జీ త్రీ,తదితర ఏరియాల్లో ప్రొడక్షన్ డే నిర్వహిస్తూ యంత్రాల వినియోగాన్ని 20 గంటల వరకు పెంచగలిగారు. వర్షాకాలంలో రోజుకు లక్ష టన్నులకు పడిపోయిన ఉత్పత్తి పుంజుకుని ఇప్పుడు 2.2 లక్షల టన్నులకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరగనుంది.మొత్తమ్మీద కష్టించి పని చేస్తేనే కంపెనీ మనుగడ ఉంటుందని, కంపెనీ ఉంటేనే తమకు మనుగడ ఉంటుందన్న విషయాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్లగలిగారు. దీంతో ఉత్పత్తి ప్రక్రియలో ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 5 నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా ముందుకు సాగుతున్నారు. ఫలితంగా కంపెనీ గతేడాది కన్నా ఎక్కువ అత్యధిక ఉత్పత్తి, లాభాల దిశగా దూసుకెళ్తోంది.

# మొదటి అర్ధ భాగంలో సింగరేణి అదుర్స్





**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 15.:** గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ స్థూల లాభం, 36 శాతం వృద్ధిఆర్థిక క్రమశిక్షణతో పెరిగిన లాభాలు.స్వయంగా అన్ని శాఖల పనితీరును సమీక్షిస్తున్న సింగరేణి సీఎండీ.ఎన్.బలరామ్

మంచి స్ఫూర్తినిచ్చిన అవగాహన సదస్సులుఅత్యధిక లాభాల వాటా, దీపావళి బోనస్ లతో కొత్త ఉత్సాహంలో కార్మికులువార్షిక లక్ష్య సాధన దిశగా వడివడిగా ముందుకు,సింగరేణి భవన్, నవంబర్, 15, 2024తీవ్ర వర్ష ప్రభావాన్ని అధిగమిస్తూ..తన వినియోగదారులకు తగినంత బొగ్గును సరఫరా చేస్తూ.. సింగరేణి సంస్థ గడచిన ఏడు నెలల కాలంలో గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ లాభం గడించి ముందుకు దూసుకుపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్థ భాగంలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి కొన్ని అవాంతరాలు ఏర్పడినప్పటికీ.. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇప్పుడు మళ్లీ ఉత్పత్తి రథం వేగంగా కదులుతోంది. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ.ఎన్.బలరామ్ ప్రతిరోజు అన్ని ఏరియాలతో ఉత్పత్తి పై ప్రత్యేకంగా సమీక్షిస్తూ.. అవాంతరాలను అధిగమించేందుకు రోజువారీగా దిశా నిర్దేశం చేస్తూ,లక్ష్యాల సాధన దిశగా అన్ని శాఖలను సమాయత్తం చేస్తున్నారు.ఫలితంగా బొగ్గు ఉత్పత్తి,బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది.ఇదే ఒరవడిని కొనసాగిస్తూ..వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నులను సాధించాలని,సింగరేణి వ్యాప్త అధికార యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది.దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు అమ్మకం ద్వారా ..రూ.17151 కోట్లు,విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.2,286 కోట్ల టర్నోవర్ను నమోదు చేసింది.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు బొగ్గు,థర్మల్ విద్యుత్ అమ్మకాల ద్వారా పన్ను చెల్లింపునకు ముందు రూ.4 వేల కోట్ల స్థూల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. గతేడాది ఇదే సమయానికి ఆర్థించిన రూ.2,932 కోట్ల మీద ఇది 1,072 కోట్లు అదనం కావడం విశేషం.మొత్తమ్మీద గతేడాదితో పోల్చితే స్థూల లాభంపై 36 శాతం వృద్ధి నమోదైంది.ఆత్మ విశ్వాసం,ఉత్సాహం నింపిన ప్రభుత్వ ప్రోత్సాహంరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, ఇటీవలనే సింగరేణి చరిత్రలోనే అత్యధిక లాభాల వాటా 796 కోట్ల రూపాయలను ప్రకటించి,చెల్లించేలా ఆదేశాలివ్వడం.అలాగే దీపావళి బోనస్ 358 కోట్ల రూపాయల చెల్లింపుతో పాటు,కార్మికుల రక్షణకు సింగరేణి ప్రత్యేక చొరవ చూపడం కూడా వారిలో కార్మిక శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సహకారం, దిశా నిర్దేశంతో కంపెనీ కల్పించిన,కోటి రూపాయల ప్రమాద బీమా వారిలో ధీమాను పెంచుతోంది.అలాగే కొత్తగూడెం ఏరియాలోని వీకే ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీలకు అటవీ అనుమతులు లభించడం సంస్థ భవిష్యత్ కు భరోసానిచ్చాయి.గతంలో ఎవరూ నిర్వహించని విధంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనుల రక్షణ కమిటీలు,పిట్ కమిటీలు,వర్క్ ఇన్స్పెక్టర్ల లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏక కాలంలో 40 గనులకు సంబంధించిన 1500 మంది సూపర్వైజరీ సిబ్బందిని ఉద్దేశిస్తూ.. ఉత్పత్తి కన్నా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్మికులు, సూపర్వైజర్లు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు.ఈ సమావేశం కూడా కార్మికుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొనవచ్చు.అలాగే సంస్థ ఛైర్మన్ స్వయంగా ఏరియాల్లోని వివిధ గనులను తనిఖీ చేస్తూ..సంక్షేమంపై దృష్టిసారించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి.కంపెనీ తీసుకుంటున్న ఆర్థిక క్రమశిక్షణ చర్యలు, భూ గర్భ గనుల్లో నష్టాలపై ఉద్యోగులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి.అంతేకాక కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, అధికారుల పోస్టుల భర్తీకి ఛైర్మన్ తక్షణ చర్యలు తీసుకున్నారు. రెండు ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి మొత్తం 599 మంది కొత్త ఉద్యోగులను,ఈ నెలలో నియమించబోతున్నారు.తద్వారా ప్రతి గనిలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, అధికారులు,క్లర్కులు వంటి పోస్టుల్లో కొత్త ఉద్యోగులు చేరనున్నారు. వాస్తవాలు గ్రహించి ఉత్సాహంగా కదులుతున్న సింగరేణీయులు ఇది ఇలా ఉండగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు, సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మికుల బాధ్యత అనే అంశం పైన ప్రత్యేక సమావేశాలు, సామూహిక విందు కార్యక్రమాలను ఇటీవల నిర్వహించడం జరిగింది.ఇందులో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంపై, యంత్రాల వినియోగాన్ని పెంచడంపై పూర్తి అవగాహన కలిగించారు.దీంతో అన్ని ఏరియాల్లోనూ కంపెనీ యంత్రాల వినియోగాన్ని 14 గంటల నుంచి 20 గంటల వరకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మణుగూరు, రామగుండం-1,ఇల్లందు కొత్తగూడెం,ఆర్జీ-3,తదితర ఏరియాల్లో ప్రొడక్షన్ డే నిర్వహిస్తూ..యంత్రాల వినియోగాన్ని 20 గంటల వరకు పెంచగలిగారు. వర్షాకాలంలో రోజుకు లక్ష టన్నులకు పడిపోయిన ఉత్పత్తి పుంజుకుని, ఇప్పుడు 2.2 లక్షల టన్నులకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెంగనుంది.మొత్తమ్మీద కష్టించి పని చేస్తేనే కంపెనీ మనుగడ ఉంటుందని,కంపెనీ ఉంటేనే తమకు మనుగడ ఉంటుందన్న విషయాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్లగలిగారు.దీంతో ఉత్పత్తి ప్రక్రియలో ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 5 నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యా లను సాధించేలా ముందుకు సాగుతున్నారు. ఫలితంగా కంపెనీ గతేడాది కన్నా ఎక్కువ అత్యధిక ఉత్పత్తి,లాభాల దిశగా దూసుకెళ్తోంది.

# మాజీ ఎమ్మెల్యే వాక్యాలను ఖండిస్తున్నాం

**ముప్పారం గ్రామ రైతులు.**



**అగ్నిధార న్యూస్, ధర్మసాగర్:** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య చేసిన వాక్యాలను ఖండిస్తున్నామని రైతులు తెలిపారు. మండలంలోని ముప్పారం గ్రామంలో శుక్రవారం నాడు రైతుల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ యొక్క పాసుబుక్కులను చూపారు. రైతులు మాట్లాడుతూ.. ఇనుప రాతి గుట్టల పక్కనే తమ భూమి ఉన్నందున ఫారెస్ట్ అధికారులు తమ యొక్క భూమిని ఫారెస్ట్ కు సంబంధించిందని చెప్పి కందకాలు తవ్వుతూ మొక్కలు నాటుతున్నారు. తాము సాగు చేసుకోవడానికి వెళితే కేసులు పెడతామని బెదిరిస్తూ మమ్మల్ని సాగు చేసుకోనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. తాము స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టర్, ఆర్డీవో, ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి మా సమస్యను పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తూ ఉంటే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య లేనిపోని ఆరోపణలతో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అప్రతిష్ట పాలు చేస్తున్నారని, తద్వారా తమ సమస్య పరిష్కారం కాకుండా చేస్తున్నారని దీనిని తాము ఖండిస్తున్నామని తెలిపారు. మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ.. ఎలాంటి అవినీతి మరకలేని కడియం శ్రీహరిని ఏదో రకంగా బురద జల్లుతూ అప్రతిష్ట పాలు చేస్తున్నారని, రైతుల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ఉంటే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య లేనిపోని ఆరోపణలు చేస్తూ కడియం శ్రీహరి పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ఖండిస్తున్నామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాజయ్య తాను అధికారంలో ఉన్నప్పుడు సమస్యకు పరిష్కారం దిశగా ఆలోచించకుండా,ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమస్యకు పరిష్కారం దిశగా ప్రయత్నించే క్రమంలో వారిపై ఆరోపణలు చేస్తూ సమస్యను జటిలం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు రెడ్డి రాంరెడ్డి, పెద్ది శ్రీనివాస్, పెసరు రమేష్, చాడ నరసింహారెడ్డి, చామల మహేందర్ రెడ్డి స్థానిక రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com